

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 36

సహర్
ఉ॥ 04 : 59




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 26, మార్చి 2024 | 16 పేజీలు




2 లో..

## పెళ్లి కొడుకుగా..
# భద్రాద్రి రాముడు

- వైభవంగా వసంతోత్సవం
- భక్తిశ్రద్ధలతో డోలోత్సవం
- పసుపుకొమ్ములు దంచిన ముత్తైదువులు
- కళ్యాణ తలంబ్రాల కలుపు తంతుకు శ్రీకారం
- భక్తులతో మురిసిన మిథిలా ప్రాంగణం
- ఏప్రిల్ 9 నుంచి బ్రహ్మోత్సవాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి రాముడు పెళ్ళి కొడుకుగా ముస్తాబయ్యారు. నిండు ముత్తైధువులు పెళ్ళికి పసుపుకొమ్ములు దంచారు. అర్చకస్వాములు, అధికారులు, భక్తులు ముత్యాలతలంబ్రాలను కలిపారు. లాల జోలలతో శ్రీసీతారామచంద్రస్వామి పరవశించారు. వసంతోత్సవం వైభవంగా సాగింది. భక్తుల జయ జయ ధ్వానాలతో మిథిలా ప్రాంగణం మారుమ్రోగింది. ఆబాల గోపాలాన్ని మరిపించేలా సాగిన రామయ్య పెళ్ళి కొడుకు వేడుక భక్తులను మంత్రముగ్ధులను గావించింది. రామాలయం భక్తులతో పోటెత్తింది.

-వైభవంగా వసంతోత్సవం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు జరగనున్నాయి. ఈ మేరకు అర్చకస్వాములు షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ క్రమంలో సోమవారం ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా డోలోత్సవం, వసంతోత్సవం జరిపారు. తొలుత వేకువజామునే పవిత్ర పావన గౌతమి నదీ తీరం నుంచి తీర్థబిందెను తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

2వ పేజీలో...

## అపచారం...
# అపచారం

### తలంబ్రాలు కలపడంలో శుభ్రత ఏదీ...!



- ముత్యాలు కలవాల్సిన తలంబ్రాల్లో చెమట చుక్కలు కలిస్తే ఎలా
- పవిత్రకార్యంలో అపవిత్ర పోకడలు
- గోటి తలంబ్రాల తయారీలో నిబంధనలకు తిలోదకాలు

**భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి:** సీతారాముల కళ్యాణ తలంబ్రాలకు ఎంతో పవిత్రత ఉంది... నైజాం నవాబులు సైతం సీతారాముల కళ్యాణానికి ఆరు నెలల ముందే ఎంతో పవిత్రంగా గోటితో ఒలిచిన బియ్యంలో మంచి ముత్యాలు కలిపి అత్యంత భక్తితో పవిత్రంగా గుర్రాలపై భద్రాద్రికి చేర్చి ఏనుగుకు అంబారి కట్టి ఊరేగింపుగా తలంబ్రాలు తీసుకెళ్లి స్వామి వారి సన్నిదిలో సమర్పించే వారు....ఇప్పటికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు అదే పవిత్రతో గోటితో ఒలిచి తలంబ్రాలను తెచ్చి భద్రాచలం సీతారామచంద్రస్వామి వారికి సమర్పిస్తారు....దీన్ని బట్టి ఆ తలంబ్రాలకు ఉన్న పవిత్రత వాటిని పంపే వారికి

## ఆనందోత్సవాలతో..
# రంగుల హోలీ



**ఖమ్మంకల్చరల్, మార్చి25 ప్రభాతవార్త:** రంగుల పండగ హోలీని సోమవారం ఖమ్మం నగరంలో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఆదివారం రాత్రి పలు వీధుల్లో కామదహనాన్ని నిర్వహించి హోలీకి ఉపక్రమించారు. తమ సన్నిహితులకు రంగులు పూయాలని ముందుగా రంగులను కొనుగోలు చేసుకున్నారు. యువతి, యువకులు ఒకరినొకరు రంగులు

- వీధి వీధి రంగుల మయం
- చిక్కితే రంగు పడ్డట్టే ..పరుగో..

2 లో..

# హోలీలో విషాదం

2లో...



- యువకుల మధ్య ఘర్షణ
- ఒకరిపై మరొకరు కత్తులతో దాడి
- యువకుడు మృతి
- ఇద్దరికి గాయాలు
- ఆంధ్ర పరిధిలోని వెంకటరెడ్డిపేటలో ఘటన

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** హోలీ వేడుకలో విషాదం చోటు చేసుకుంది. చిన్న విషయానికి ఘర్షణకు దిగిన యువకులు ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో

# పెళ్ళి కొడుకుగా భద్రాద్రి రాముడు ..!

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బేడా మండపం వద్దకు తీసుకుని వచ్చారు. ఉత్సవ పెరుమాళ్ళకు అభిషేకం జరిపారు. అంతరాలయంలో మూలమూర్తులకు మహాకుంభప్రోక్షణ చేశారు. మిథిలా ప్రాంగణంలో వైశ్యవ ముత్తైధువులు పసుపుకొమ్ములు దంచారు. 1008 మంది భక్తురాళ్ళచే స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గుక్కా గులాలు, అత్తరు పన్నీరు, సెంటు, సుగంధ ద్రవ్యాలను తలంబ్రాలపై కలిపారు. స్వామి వారికి అర్చకస్వాములు లాలలు, జోలలు చేశారు. ఆస్థాన హరిదాసులు కీర్తనాలను వేదస్వస్టి పఠించారు. బంగారు కలశాల్లో వసంతాన్ని ఆవాహనం చేసి తొమ్మిది పసుపు ముద్దతు తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిపై గుక్కా గులాలు చల్లి పెండ్లి కుమారుడిగా తయారు చేసి వసంతాన్ని చల్లారు. అదే వసంతాన్ని భక్తులపై కూడా చల్లారు. ఈ విధంగా స్వామి వారికి వసంతోత్సవం, డోలోత్సవం, అర్చకస్వాములు సాంప్రదాయబద్ధంగా జరిపారు. తానీషా హాయం నుంచే ప్రభుత్వం ముత్యాల తలంబ్రాలు తెచ్చే సాంప్రదాయాన్ని నిర్వహించడం జరిగింది. అదే సాంప్రదాయాన్ని అనుసరించి గులాబీ రంగును అక్షింతలపై చల్లారు. తొలిరోజు సోమవారం 25 క్వింటాల తలంబ్రాలను కలిపే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా సాయంకాలం వేళ స్వర్ణలక్ష్మి అమ్మవారికి సాముూహిక లక్ష్మీ అష్టోత్తర



శతనామార్చన పూజలు జరిగాయి. భద్రాద్రిలో సాంప్రదాయబద్దంగా జరిగే రామయ్య పెళ్ళికొడుకు తంతులో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ వేడుకను ఆధ్యాంతం వీక్షించి భక్తులు పునీతులు అయ్యారు. వసంతోత్సవంలో భక్తులు పాల్గొని తమ ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్, ఈఈ రవీందర్, సూపరింటెండెంట్ నిరంజన్, స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానార్చకులు రామం, ఉపప్రధానార్చకులు మురళీకృష్ణమాచార్యులు, శ్రీమాన్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**-9 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 9 నుంచి శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 23 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 9న ఉగాది పండుగ సందర్భంగా ఈ వేడుకలకు అంకురారోపణ చేస్తారు. ఏప్రిల్ 13న మండల లేఖనం, 14న గరుఢ ధ్వజపత లేఖనం, 15న ధ్వజారోహనం, 16న ఎదుర్కోలు ఉత్సవం, 17న శ్రీసీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం, 18న మహాపట్టాభిషేకం, 19న మహాద ఆశీర్వచనం, 20న తెప్పోత్సవం, 21న ఊంజల్‌సేవ, 22న వసంతోత్సవం, 23న బ్రహ్మోత్సవాల సమాప్తి



తదితర వేడుకలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు నిత్యకళ్యాణాలు నిర్వహించరు. అదేవిధంగా దర్బారు సేవలు కూడా జరపరు. ఏప్రిల్ 9 నుంచి మే 1 వరకు పవళింపు సేవలు కూడా ఉండవు. ఏప్రిల్ 17న శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభమై మే 13న దీక్ష విరమణ చేస్తారు. మే 2న నూతన పర్యంకోత్సవం వేడుక, జరిపి పవళింపు సేవలు పునఃప్రారంభిస్తారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రతి రోజు స్వామి వారికి తిరువీధి సేవ జరుపుతారు. ఏప్రిల్ 9న ఉగాది శ్రీస్వామి వారికి కల్పవృక్ష వాహన సేవ జరుపుతారు. ఏప్రిల్ 13న సార్వభౌమ వాహన సేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 22న సూర్యప్రభ వాహన సేవ, గజ వాహన సేవ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే వివిధ పనులను చేపడుతున్నారు. ఆహ్వాన పత్రికలను పంచిపెడుతున్నారు. ఆలయంలో వివిధ పనులకు సంబంధించి టెండర్ పనులు పూర్తి చేశారు. భక్తులు కళ్యాణాన్ని పట్టాభిషేకాన్ని వీక్షించేందుకు సెక్టార్ల వారీగా టిక్కెట్ల విక్రయం కూడా సోమవారం నుంచి ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో వివిధ రకాల టిక్కెట్లను ఉంచారు. వీటిని భక్తులు కొనుగోలు చేసుకోవాల్సిందిగా దేవస్థానం అధికారులు సూచించారు. త్వరలో ఆఫ్‌లైన్‌లో కూడా కళ్యాణ, పట్టాభిషేక టిక్కెట్లను విక్రయిస్తున్నట్లు దేవస్థానం పేర్కొంది.

# ఆనందోత్సవాలతో రంగుల హోలీ

(మొదటి పేజీ తరువాయి..)







పూసుకు ంటూ వీధుల వెంట తిరుగుతూ రంగులు చల్లుకున్నారు. ఎక్కువ భాగం సహజ రంగులను ఈ హోలీలో ఉపయోగించారు. వివిధ అపార్ట్‌మెంటులలో మహిళలు సహితం హోలీని సంబరంగా జరుపుకున్నారు. హోలీ సందర్భంగా సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో విద్యార్థులు, యువకులు హోలీ ఉత్సహంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కొంత మంది ద్విచక్ర వాహనాలపై ఇంటింటికి తిరిగి తమ స్నేహితులకు హోలీ రంగును పూసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నగరంలోని వివిధ డివిజన్లలో హోలీ ఉత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా జరిపారు. వీధులన్ని రంగులు పూసుకన్న వారితో కోలాహలంగా మారింది. బ్యాచీల వారిగా వీధి వీధినా తిరుగుతు కొంతమందిని పరుగలెత్తించి బలవంతంగా రంగులు పూచారు. ఆకాతాయిగా నెత్తిపై కొడిగ్రుడ్లను పగులగొట్టి నవ్వులాట పట్టించారు. కులల మతాలకు అతీతంగా చిన్న.పెద్ద తేడా లేకుండా రంగులు పూసుకొని పట్టలేని ఆనందంతో మునిగిపోయారు.పాఠశాలల చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్ క్లబ ,వాసవిక్లబ్ రోటరినగర్ , ఆర్ట్స్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరిపారు.

# హోలీలో విషాదం

(మొదటి పేజీ తరువాయి..)



ఓ యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఎటపాక ఎస్సై పార్థసారథి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటలో హోళీ రోజున విషాదం చోటుచేసుకుంది. వెంకటరెడ్డిపేటలో జరుగుతున్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భద్రాచలం పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు వెళ్ళారు.అక్కడ అందిస్తున్న ఉచిత అన్నప్రసాదాన్ని ప్లేట్‌లో పెట్టుకుని సమీపంలోని జామాయిల్ చెట్ల తోటలో ఆ యువకులు వెళ్ళారు. భోజనం చేస్తుండగా వెంకటరెడ్డిపేటకు చెందిన అజ్మీరా సాయికుమార్ అనే వ్యక్తి మలవిసర్జన నిమిత్తం ఆ ప్రదేశానికి వచ్చాడు. అన్నం తింటున్న దగ్గర మలవిసర్జనకు రావడం ఏంటని భోజనం చేస్తున్న యువకులు ప్రశ్నించి గొడవకు దిగడంతో సాయికుమార్ సమీపంలోని తన స్నేహితులను తీసుకుని వచ్చి వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం తీవ్రమై కొట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. భద్రాచలంకు చెందిన ఆరుగురు యువకల్లో ఓ యువకుడు మద్యం మత్తులో కత్తితో అజ్మీరా సాయికుమార్‌పై దాడి చేయగా ఆ యువకుడు మృతిచెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడిలో మరో ఇద్దరికి కూడా గాయాలైనట్లు తెలిపారు. మృతదేహాన్ని భద్రాచలం ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎటపాక పోలీసులు ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు త్వరలో అన్ని విషయాలు వెలుగు చూస్తాయని ఎస్సై పార్థసారధి విలేకర్లకు తెలిపారు. కాగా దాడికి పాల్పడ్డ యువకుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అపచారం... అపచారం

(మొదటి పేజీ తరువాయి..)

వాటిపట్ల ఉన్న ఉన్నతమైన భక్తిని అర్దం చేసుకోవచ్చు.అలాంటి తలంబ్రాలను భద్రాచలంలో ఆలయ పాలకుల సమక్షంలో కలిపేటప్పుడు వాటి పవిత్రను దెబ్బతీసే విధంగా కలుపుతున్నారని రామభక్తులు ఆరోపిస్తున్నారు....తలంబ్రాలు కలిపేటప్పుడు చెమట చుక్కలు జారిపడిన,తలవెంట్రుకలు రాలిపడినా, ఇంకేదైనా అపరిశుభ్రత వాటిలో కలిసిన పట్టించుకునే నాధుడు లేడు.మంచి ముత్యాలు కలవాల్సిన తలంబ్రాలలో చెమట చుక్కలు కలుస్తుండటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.... ఇది ఆలయ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు....

**వివరాల్లోకెళితే....**

భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి యావత్తు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుంది.అట్టి స్వామి వారి కళ్యాణంలో ప్రధానంగా ఉపయోగించే పవిత్రమైన తలంబ్రాలు స్థానికత నుండి దేశ దేశాల వరకు సరఫరా చేయబడతాయి.అంత పవిత్రమైన కళ్యాణ తలంబ్రాల తయారీకి సోమవారం హోలీ పర్వదినం రోజున వసంతోత్సవం నిర వ్వహించి స్వామివారిని పెండ్లికొడుకుని చేసి అంకురార్పణ చేస్తారు.ఇట్టి తలంబ్రాల కొరకు ఇరు తెలుగు రాష్ట్రాలలో గ్రామ గ్రామాల్లో ఎంతో పవిత్రంగా నెలరోజుల ముందు నుంచి దీక్ష పూనుకొని స్వయంగా వరిదాన్యం(వడ్లు)ను గోటితో ఒలిచి ఎంతో భక్తి శ్రద్దలతో ఆ గ్రామాల్లో వెలిచి ఉన్న దేవాలయాల్లో ప్రతే ్యక పూజలు నిర్వహించి కాలినడకన జై శ్రీరామ్, జై శ్రీరామ్ నామజపం స్మరిస్తూ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిదికి చేరుకొని పవిత్ర గౌతమినది నందు పుణ్యస్థానమాచరించి అనంతరం స్వామి వారి తలంబ్రాలు సమర్పించి దర్శించుకొని తరిస్తారు. పవిత్ర పుణ్యదినమైన సోమవారంనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జంగారెడ్డిగూడెం, కోరుకొండ, చీరాల, తెలంగాణలోని మణుగూరు,పర్ణశాల,మొండికుంట, స్థానిక భద్రాచలం మొదలగు అనేక ప్రదేశాల నుంచి వేలాది మంది భక్తులు కాలినడకన భద్రాచలం చేరుకొని స్వామివారికి గోటి తలంబ్రాలు సమర్పించారు.

**-ఆధ్యాత్మికతలో లోపించిన పవిత్రత -**

రాముడిని పెండ్లి కొడుకు చేసిన నాడు శ్రీసీతారామచంద్రస్వామి వారు కళ్యాణ మహోత్సవం నిర్వహించే మిథిలా స్టేడియం నందు వేలాది మంది భక్తులతో కలిసి భక్తులు సమర్పించిన సుమారు 20క్వింటాల



బియ్యం,గులాలు,పుసుపు,కుంకుమ,సుగందద్రవ్యాలు వంటి వాటిని కలిపి పవిత్రమైన కళ్యాణ తలంబ్రాలను తయారు చేస్తారు.అయితే ఇట్టి తలంబ్రాల తయారీ ఎంతో ఆధ్యాత్మికతతో పరమపవిత్రంగా నిర్వహించవలసి ఉంటుంది.అటువంటి పవిత్రమైన ఘటనను ఎటువంటి నియమనిబంధనలు పాటించకుండా భక్తులు హడాహుడి, తోపులాట,ఆతృతతో చేతులకు గ్లౌజులు గాని, ముఖానికి మాస్కగాని, తలకు సర్జికల్ క్యాప్‌కు గాని దరించకుండా కళ్యాణ తలంబ్రాలను కలుపుతున్న సమయంలో చెమట బిందువులు,తల వెంట్రుకలు రాలి, పవిత్ర తలంబ్రాల్లోపడే అవకాశాలు కనిపించాయి.

పరమ పవిత్రంగా భక్తి శ్రద్దలతో తయారు చేసిన తలంబ్రాలు కళ్యాణ సమయంలో స్వయాన స్వామివారి మూలవరులపై ఉపయోగించడం జరుగుతుంది.సాక్షాత్తు శ్రీసీతారామచంద్రుని కళ్యాణ ఘట్టంలో ఉపయోగించే తలంబ్రాలు ఎంతో పవిత్రతో అంకురార్పణ చేయవలసి ఉండగా ఎటువంటి నిబంధనలు పాటించకుండా భక్తులకు ఎటువంటి సెప్టి పరికరాలు కాని, డ్రెస్‌కోడ్ గాని ఏర్పాటు చేయకుండా ఎవ్వరు పడితే వారు పోటి పడి మరి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం కొంత ఇబ్బంది కరంగా కనిపిస్తుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా ఇట్టి తయారు చేసిన కళ్యాణ తలంబ్రాలను దేవస్థాన పరిపాలన కేంద్రంనకు తరలించు విధానం కూడా అనేక విమర్శలకు తావిస్తోంది.ఎంతో అధ్యాత్మికతతో తయారుచేసే తలంబ్రాలను అంతే అధ్యాత్మికంగా భక్తులకు మిథిలా స్టేడియం నుండి దేవస్థాన పరిపాలన కార్యాలయానికి మేళతాళాలతో ఊరేగింపుగా చేర్చాల్సి ఉంది. కాని దేవస్థానం అధికారులు ఎటువంటి పవిత్రను పాటించకుండా ఆటోల ద్వారా బస్తాలలో నింపి కార్యాలయానికి తరలించి చేతులు దులుపుకుంటున్నారు.పవిత్ర పుణ్యకారాన్ని నిర్వహించేడప్పుడు కార్యనిర్వహణ అధికారి, సిబ ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రికరించి జరిగే చిన్నచిన్నపొరపాట్లను సరిచేస్తే భక్తుల మనోబావాలను గౌరవించే వారిగా మరింత ప్రాముఖ్యతను కలిగి ఉంటారని భక్తులు కోరుతున్నారు.

# జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలు

**- ఆడిపాడిన యువతీ యువకులు**

**- వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ**

*కొత్తగూడెం, మార్చి 25 - ప్రభాతవార్త:*

హోలీ సంబురాలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా యువతీ యువకులు, మహిళలు, ప్రజలు, పిల్లలు రంగులు చల్లుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. హోలీ పండుగ సంబురాలు జిల్లా కేంద్రంగా ఘనంగా జరిగాయి.







"కొట్టు కొట్టు.. రంగు తీసి కొట్టు.. రంగులోనే లైఫు ఉందిరా.." అంటూ చిన్నాపెద్దా అందరూ కలిసి జిల్లా కేంద్రంలో సోమవారం నాడు రంగులు పూసుకున్నారు. తెల్లవారు జామున నుంచే అందరూ రోడ్లపైకి వచ్చి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని వేడుకలు జరుపుకున్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంతో పాటు ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక నియోజకవర్గ కేంద్రాలు, రామవరం, రుద్రంపూర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వం తదితర ప్రాంతాల్లో ఈ హోలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులు ప్రత్యేకంగా ఈ హోలీ వేడుకలు జరుపుకున్నారు. వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. తమ స్నేహితులకు రంగులు పూస్తు



ఇలా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడిపారు.

# సత్తుపల్లిలో ఘనంగా హోలీ వేడుకలు

## మహిళలతో కలిసి సంబరాలు చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి,మార్చి 25, ప్రభాతవార్త:*

ప్రేమా, ఆప్యాయత, సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను సత్తుపల్లితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీయుతంగా హోలీ పండుగను సోమవారం అత్యంత ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

ఏడాదికి ఒక సారి వచ్చే ఈ హోలీ పండుగ వేడుకను ఉదయం నుండే చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా సాంప్రదాయమైె పద్ధతులతో, సహజ సిద్ధమైన రంగులతో ఈ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

నియోజకవర్గకేంద్రమైన సత్తుపల్లిలోని రాజస్థాన్ రాష్ట్రం నుండి వచ్చి స్థిరపడి వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న మారువాడీలు ఎన్టీఆర్ సమీపంలోని మెట్ట ఆంజనేయ స్వామివారి దేవాలయం వద్ద ఈ హోలీ పండుగను పెద్ద ఎత్తున నిర్వహించారు. అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి డిజె. సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేసి మారువాడీ యువతీ, యువకులు దేవాలయ ఆవరణలో ఆట పాటలతో సందడి చేశారు.





ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు హాజరై మారువాడీ యువతీ, యువకులతో కలిసి ఆడి, పాడి హోలీ సంతోషాన్ని పంచుకున్నారు. శ్రీరామ కృష్ణా ఫ్యాన్సీ విష్ణు, హానుమాన్ ఎంటర్ ప్రైజెస్, సూపర్ స్టైల్, జయ్ భవానీ తదితర వ్యాపార వర్గాలకు చెందినటువంటి 50 మందికి పైగా ఈ హోలీ వేడుకల్లో ఎమ్మెల్యేతో కలిసి పాలుపంచుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు మాట్లాడుతూ ఏడాదికి ఒక సారి వచ్చే ఈ రంగుల హోలీ పండుగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటున్న మారువాడీ వ్యాపారస్థులకు మరియు నియోజకవర్గంలోని కుల,మతాలకు అతీయుతంగా అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే డా. రాఘమయి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారాల పేరుతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఉంటున్న ఎందరికో అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా మీకు పనులు చేయడానికి సిద్ధమని మారువాడీ వ్యాపారులకు కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ హామీ ఇచ్చారు. హోలీ పండుగ పర్వదినాన్ని పు రస్కరించుకొని నియోజకవర్గంలో పెనబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు మండలాల్లోని పలు ప్రాంతాలో మహిళలు ఏర్పాటు చేసినటువంటి హోలీ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ హాజరై మహిళా సోదర, సోదరీ మణులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున డీజేలదె ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే డా. రాఘమయి సోదరీ మణులతో ఆడి, పాడి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సిహారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌తోట సుజలారాణి, కౌన్సిలర్ మందపాటి పద్మజ్యోతి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, బత్తుల భరత్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఎండి. కమల్‌పాషా, హన్మంతరావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# ప్రజల సమైక్యతకు సామరస్యభావాలకు హోలీ పండుగ ప్రతీక

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రకృతి వర్ణాలతో రంగుల హరివిల్లుగా ప్రజల ముంగిట నిలిచి, వసంత రుతువులో ఆహ్వానం పలుకుతూ ఒకరిపై రంగురంగుల పరిమళాలతో ప్రజల మధ్యన సమైక్యతకు సామరస్యభావాలకు నిలిచేది హోలీ పండుగ అని టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, యువకులు రంగురంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ పట్టణ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్, ఏసీపీ రవి కిరణ్‌రెడ్డితో కలిసి హోలీ పండుగను ప్రారంభించి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తంగేళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా పాల్గొన్న మాసంలో తొలి పండుగ ప్రకృతి తీసుకొచ్చే రంగురంగుల వర్ణాల హోలీ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనంద ఉత్సవాలను నింపాలని ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని రైతులకు పాడిపంటలు సమృద్ధిగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రసాయనిక పదార్థాలు లేకుండా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడి మృతి



*ఎర్రుపాలెం, మార్చి 25, ప్రభాతవార్త:*

రైలు ఢీకొని ఓ గుర్తుతెలియని యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. ఓ గుర్తుతెలియని యువకుడు(30) రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫారంపైకి ఎక్కుతుండగా విజయవాడ వైపు వెళ్తున్న శాతావాహన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదవశాత్తూ ఢీకొని మృతిచెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు, ఆధారాలు లభించలేదు. యువకుడి మృతదేహాన్ని గుర్తించటం కోసం ఖమ్మం అన్నఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఈమేరకు మధిర జీఆర్పీ అవుట్‌పోస్టు ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బంజారాభవన్‌లో హోలీ వేడుకలు



*పాల్వంచ, మార్చి 25 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని బంజారా భవన్‌లోని హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బంజారా యువకులు, ఉద్యోగులు, ఎస్టీ అసోసియేషన్ నాయకులు పాల్గొని రంగులు చల్లుకున్నారు. పండుగల్లో హోలీ పండుగ ప్రముఖమైందని, ఈ హోలీ పండుగ బంజారాల జీవితాల్లో రంగులు నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా భవన్ అధ్యక్షుడు బాలు నాయక్, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంగోత్ రాందాస్ నాయక్, కొర్రా రాములు, భూక్యా సక్రాం నాయక్, కేశులాల్ నాయక్, డీఈ బలరాం నాయక్, బాబు నాయక్, డీఈ భీమ్లా నాయక్, ప్రవీణ్, రమేష్ నాయక్, బోడా బనీనసలాల్ నాయక్, బానోత్ బాబురావు నాయక్‌లు పాల్గొన్నారు.

### హోలీ సంబురాల్లో విషాదం

### - వాగులో పడి యువకుడు మృతి

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:*

హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని వాగులో తమ ఒంటిపై ఉన్న రంగులు కడుక్కునేందుకు వెళ్లిన వారిలో ఓ యువకుడు పడి మృతి చెందిన సంఘటన మండలంలో విషాదాన్ని నింపింది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని సాటివారిగూడెం గ్రామానికి చెందిన మోకాళ్ల రాంబాబు (25) తన ముగ్గురు స్నేహితులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నాడు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రాంబాబుతో పాటు మరో ముగ్గురు యువకులు అందరూ కలిసి తన ఇంటి వద్ద మద్యం సేవించారు. ఆ తర్వాత హోలీ రంగులు కడుక్కునేందుకు సమీపంలోని వాగు వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో రాంబాబు వాగులో ఉన్న బండపై కాలు వేయడంతో జారి లోతైన గుంటలో పడిపోయి మృతి చెందాడు. ఈ విషయమై లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు.






# ఊరువాడ హోలీ సంబురాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

హోలీ సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఊరువాడ హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో యువత చిన్న పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హోలీ జరుపుకున్నారు. సారపాక ప్రధాన కూడలిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. తండాల్లో పలువురు మహిళలు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబురాల్లో పాల్గొన్నారు.



-హోలీ వేడుకలలో జడ్పీటీసీ

లక్ష్మీపురం గ్రామం నందు మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత నివాసం నందు కుటుంబసభ్యులతో కలిసి హోలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. హోలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్పాలన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని వయస్సులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం అనాధిగా వస్తుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు, తమ పిల్లలను తమ ఆచార సాంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

చర్ల ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. చర్ల మండలం దేవనగరం గ్రామంలో దేవనగరం గ్రామంలో వెలసియున శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ కిమటీ సభ్యులు నిర్వహించారు. వెల సంఖ్యలో భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణం గోవింద నామాలతో దేవనగరం గ్రామం మారు మోగింది. కళ్యాణ అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారిని చర్ల గ్రామ విధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

## పర్ణశాలలో వైభవంగా వసంతత్సోవం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో సొమవారం డోలోత్స వం, వసంతత్సో వ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామివారికి విశ్వక్సే నపూజ, పుణ్యహవాచనం, లక్ష్మీపూజ తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. ముత్తఐదువుల చేత పసుపు కొట్టే కార్యక్రమం, తలంబ్రాలు కలిపే కార్యక్రమాలు, మూలవారులకు, ఉత్స వ మూర్తులకు వసంతత్సో వ, సంప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పెళ్లికొడుకును చేశారు. సాయంత్రం 6 గంటలకు తిరుఅరాధన, తిరువీధి సేవ, విశేష ప్రసాద నివేదన జరిగింది. ఆలయ అర్చకులు ఎస్.కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది వెంకట రమణ్, భార్గవ ఆచార్యులు, ఆలయ అధికారులు కిషోర్, అనిల్, ప్రసాద్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటి నిర్మాణానికి ఇసుక పాలసీ ఎంతో మేలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద వాళ్ళ ఇంటి నిర్మాణానికి ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం పెద్దలకు ఎంతో మేలు చేస్తుందని టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ సీతానగరం గ్రామానికి చెందిన తెల్లం నరేష్ అన్నారు. పెద్దవాడి ఇంటి కల నేరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నిరుపేదలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్‌లో పేదలకు మరిన్ని మేలు చేస్తుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

## గిన్నెలగూడెంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని గిన్నెలగూడెం గ్రామంలో కాటూరం యూత్ ఫెస్టివల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాలు మానసిక ఉల్లాసన్ని, దేహదారుడ్యాన్ని పెంచుతాయని, నాలుగు మండలాలకు చెందిన క్రీడాకారులు స్నేహభావంతో టోర్నమెంట్‌లో పాల్గొనాలని, జయ అపజయాలను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని సున్నంబాట్టి(ప్రగాళ్ళపల్లి) గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ ఆదిశేషావతార వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం సోమవారం వైభవంగా జరిగింది. సందర్భంగా ఉదయం శుభ్రబాత సేవ, స్వామివారికి పంచామృత అభిషేకాలు, పూజ కార్యక్రమం, అకూర్పరణ, విశ్వేకసేని పూజ, ఎదురకోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణాన్ని అంరగంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారికి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం 6 గంటలకు తీరువీధి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల కొండ కృష్ణబాబు, చిన్నింటి స్వాతి, అర్జున్, నాగరాజు, ప్రభాకర్, శివరావు నరేష్, కుమారస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్న అరుణాచలంలో భద్రాచలం ఆర్డీవో దంపతుల పూజలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్స పురం గ్రామంలో వెలిసి ఉన్న ద్వదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలంలో భద్రాచలం ఆర్డీవో ఏ.దామోదర్ రావు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆర్డీవో దంపతులను సాదరంగా ఆహ్వానించి, ఆలయంలోకి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా జ్యోతిర్లింగలకు సహాస్రలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

## ఉల్లాసంగా హోలీ సంబరాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో హోలీ పర్వదినాన్ని యువకులు, చిన్నారులు సోమవారం ఉల్లాసంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో యువకులు, పిల్లలు రంగుల హోలీ జరుపుకుని రంగుల్లో తడిసి ముద్ద అయ్యారు. చిన్నారులు సైతం ఒకరికి ఒకరూ రంగులను జల్లుకుంటూ ఆనందంగా హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన పలువురు వ్యవసాయ కూలీలు సైతం హోలీ రంగులను పూసుకుని ఆనందంగా గడిపారు.

## ఘనంగా హోలీ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని పలు కాలనీల్లో హోలీ వేడుకలు ఘనంగా ఆనందోత్సా హాలతో నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ గ్రామ వీధుల్లో ఆనందోత్సాహాలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. సెలవు రోజు కావడంతో విద్యార్థులు, యువకులు కూడా వేడుకల్లో పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలుప ుకున్నారు. పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు హోలీ వేడుకల్లో పాల్గొని ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# అక్రమంగా మట్టి తోలకాలు...

## చోద్యం చూస్తున్న ఇరిగేషన్‌శాఖ అధికారులు

మధిరరూరల్, మార్చి 25, ప్రభాతవార్త:

మధిర మండలంలోని పలు చెరువుల్లోని మట్టిని అక్రమంగా తోలకాలు చేస్తూ అక్రమార్కులు లక్షలాదిరూపాయలు గడిస్తున్నారు. పలు చెరువుల్లోని మట్టిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ప్రజలు, రైతులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. రైతుల పేరు చెప్పి ఇరిగేషన్‌శాఖ నుంచి చెరువు మట్టిని తోలేందుకు అనుమతులు ఒకచోట తీసుకొని మరోక చోట మట్టి తరలింపు నిత్యం జరుగుతుంది. మండల పరిధిలోని రాయపట్నం చెరువులోని మట్టిని ఇటుక బట్టీలు ఇతర వాటికి అమ్మకాలు చేస్తున్నట్లు పలు ఆరోపణలు విన్పిస్తున్నారు. కొంతమంది మట్టిని ఇటుక బట్టీల కోసం అమ్ముతూ ఇరిగేషన్‌శాఖ నుంచి అడ్డగోలుగా అనుమతులు తీసుకుంటూ



మట్టిని పొలాల్లో నింపుకుంటున్నారు. ఇలా వ్యాపారం చేస్తున్న వారికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి విన్పిస్తోన్నాయి. గత సంవత్సరం వంగవీడు చెరువులో ఇరిగేషన్‌శాఖ నుంచి అప్పటి అధికార పార్టీ అండదండలతో పర్మిషన్లు తీసుకొని చెరువులోని మట్టిని తరలించి పొలాల్లో నింపారు. ఇప్పుడా మట్టిని ఇటుకల తయారీకి ఉపయోగిస్తూ అక్రమార్కులు మరోరకం దోపిడీకి తెరదీశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే తరహాలో ప్రస్తుతం ఇరిగేషన్‌శాఖ నుంచి అనుమతులు తీసుకొని



మట్టిని నిల్వ చేసి అదును చూసి కమర్షియల్‌గా అమ్మేందుకు కొందరు అక్రమార్కులు ఎత్తుగడులు వేస్తున్నారు. రైతులు, సామాన్యులకు అందుబాటులో లేని చెరువులోని మట్టిని కొందరి నాయకుల అండదండలతో అడ్డగోలు పర్మిషన్లతో వ్యాపారం సాగిస్తున్న వారిపై ఇరిగేషన్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తోలకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మధిరలో ఘనంగా హోలీ వేడుకలు

మధిరరూరల్, మార్చి 25, ప్రభాతవార్త:

మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మధిరలోని కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణనాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలూనాయక్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు. రంగులు చల్లుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, మునుగోటి వెంకటేశ్వరరావు, షేక్.జహంగీర్, పారుపల్లి విజయ్‌కుమార్, దేవిశెట్టి రంగారావు, తన్నీరు రామకృష్ణ, బొల్లెద్దు రాజేందర్, కోట నాగరాజు, ఆదిమూలం శ్రీనివాసరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, కోనా నర్సింహారావు, బాణావత్ తేజ, దూదేకుల జానీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

మధిర పట్టణంలోని స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో



హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పల్లపోత ప్రసాదరావు, ఆదూరి అబ్రహం, గండూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, హనుమా, వేముల నవీన్‌కుమార్, బజాజ్



సాంబిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, ఊట్కూరి భాస్కర్‌రావు, రంగిశెట్టి శ్రీనివాసరావు తూములూరి రాజా, పున్నయ్య, ప్రసాదరావు, సతీష్, నవీన్, రాము, కంచిపోగు ఆదాం, కేఎన్‌ఆర్, హనీఫ్, వంగవీటి రాజశేఖర్, జింకల రాజేశ్వరి, శేఖర్‌రెడినడ, సుభద్ర, బిజ్జాల పద్మ, తనూజ, చెర్రీ, కౌశిక్, కొత్తూరు నర్సింహారావు, శ్యామ్, సముద్రాల ఉపేందర్, కడెం వెంకటేశ్వరరావు, చింతల అప్పారావు, రమేష్, అంకమరావు, మేకల ఉపేందర్, కొత్తూరు రమేష్, సర్వాన్, రాంభూపాల్‌రెడ్డి, బండారు



నాగరాజు, భాగ్య శ్రీనివాసరావు, కైలా సురేష్, మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అలాగే బంజారాకాలనీలో హోలీ పండుగ వేడుకలను తండా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు ధరావత్ కోటియానాయక్, నాగేశ్వరరావు, పాండు, తేజావత్ బాలూనాయక్, వాంకుడోతు పాండు, గుగులోతు కృష్ణ, రమావత్ బాబ్లానాయక్, బాణావత్ రమణానాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా మధిర కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించారు. రంగులు చల్లుకొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.

# వైభవంగా రాధారుక్మిణీ సమేత శ్రీకృష్ణ కళ్యాణం

అశ్వాపురం,మార్చి25,ప్రభాతవార్త.

నెల్లిపాకబంజరలోని టేకులగుట్టలో సోమవారం ఉదయం11.45గంటలకు రాధారుక్మిణి సమేత శ్రీకృష్ణ కళ్యాణం వైభవంగా జరిగింది.శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 5.00గంటల నుండి ద్వారకలో కొలువైన స్వామివారికి,మహాదేవునికి బ్రహ్మకడిగిన శ్రీవారి పాదములకు,కాచ్చాయిని అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం ఉదయం 5.35గంటలకు గణపతిహోమం,పుణ్యవచనము,వాస్తుపూజ,నీరాజన మంత్రపుష్పం,8.00గంటలకు సేవాకాలం,10.01గంటలకు స్వామివారి కళ్యాణ మండప ప్రవేశం,11.30గంటలకు కళ్యాణం,12.01గంటలకు నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాదములు వితరణ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.శ్రీకృష్ణ కళ్యాణానికి ముఖ్య అతిధిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత రామచంద్రాపురం ఎంపీటీసీ గాదె జయ నెల్లిపాకబంజర మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు



గొర్రెముచ్చు వెంకటరమణ,అక్కిన అచ్యుత రామారావు ఆలయ నిర్మాతలు చావా వెంకటరమణ వీరన్న వీరరాఘవులు బ్రహ్మం గ్రామప్రజలు పాల్గొన్నారు.సాయంత్రం 4.00గంటలకు పాల్వంచ మండలంలోని యానంబైలు శ్రీ సీతారామ కోలాట భజనమండలి బృందంచే స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## వైభవంగా శ్రీబాలాజీ వేంకటేశ్వరుని కళ్యాణం



అన్నపురెడ్డిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలోభూదేవి, శ్రీదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణ ం సోమవారం రాత్రి గం॥ 10.30 ని॥లకు అంగరంగ వైభవంగా, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, వేలాదిమంది భక్తుల నడుమ జరిగింది. జిల్లా లోని పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో



వేలాది మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పలు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు బ్రహ్మోత్సవాలలో సేవలను అందించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మాతృభూమిపై ప్రేమ..ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో ఎంపీగా పోటీ

**-తిమ్మంపేట వాసి తాండ్ర వినోదరావుకు బీజేపీ ఎంపీగా అవకాశం**

*ములకలపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త) :*



డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అమెరికాలో మంచి ఉద్యోగం చేసేవారు తాండ్ర వినోద్‌రావు. ఇక్కడే స్థిరపడటానికి మంచి అవకాశం ఉన్నా మాతృభూమి మీద ప్రేమతో ఇక్కడి ప్రజలకు సేవచేయాలన్న సంకల్పంతో తిరిగి వచ్చేశారు. బీజేపీ తరపున ఖమ్మం పార్లమెంట్ సీటు దక్కించుకున్న వినోదరావు తాతయ్య సుదర్శనరావు మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన వ్యక్తి. సుదర్శనరావు 1930లో భద్రాచలం రామాలయం ట్రస్టీగా ఉండేవారు. ప్రజాసేవకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబంవారిది. ఆ రోజుల్లోనే మున్షీ వరకు చదివిన వారు రాముడి సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ముత్యాల తలంబ్రాలు సమర్పించే వారు. వినోదరావు తండ్రి కృష్ణారావు వకీల్. పెదనాన్న టీవీ.నర్సింహారావు జడ్జిగా పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా జిల్లాల్లో పేరున్న వ్యక్తి. వినోదరావు ఇంటర్ వరకు పాల్వంచలోనే విద్యనభ్యసించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉంటూనే 2015 నుంచి 2021 వరకు ఏకలవ్య ఫౌండేషన్ తరపున రెండు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో అద్భుతమైన సేవలందించారు. ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనుల అభ్యున్నతికోసం చేసిన కృషి పలువురి ప్రశంసలు అందుకుంది. ప్రత్యేక విద్యాకార్యక్రమం ద్వారా రెండు రాష్ట్రాల్లో 24 జిల్లాల్లో బడుగు, బలహీన, నిరుపేద కుటుంబాలకు సేవచేస్తున్నారు. డాక్టర్ రామానాయుడు ఏకలవ్య ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్‌గా 2017 నుంచి 2024 జనవరి వరకు ఆయన అందించిన సేవలు ప్రశంసలు అందుకున్నాయి. ముప్పేట దాడికి గురవుతున్న హిందూ సమాజసేవకు నడుం బిగించి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రత్యక్ష రాజకీయాల ద్వారా ప్రజాసేవ కొనసాగించేందుకు ముందుకువచ్చారు తాండ్ర వినోదరావు.

## మండల వ్యాప్తంగా ఘనంగా హోలీ



*చంద్రుగొండ, మార్చి 25 - (ప్రభాతవార్త):*

చంద్రుగొండ మండల వ్యాప్తంగా హోలీ సంబురాలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రతీ ఒక్కరి జీవితం రంగుల మయం కావాలని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ ఒక్కరూ సహజసిద్ధమైన రంగులను ఒకరికొకరు పూసుకుంటూ పర్యావరణ కలుషితం చేయకుండా రంగులతో హోలీ ఆడారు. ఈ హోలీ వేడుకల్లో పెద్దలు, చిన్నారులు, అనే భేదం లేకఉండా ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎన్నికలకు రాజకీయ పార్టీలు, కార్యకర్తలు సహకరించాలి : ఎస్సై

*చంద్రుగొండ, మార్చి 25 - (ప్రభాతవార్త):*



ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమాల్ని తప్పనిసరిగా పాటించాలిసనందిగా ఎస్సై మాచినేని రవి కోరారు. అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎవరైనా రూ.50 వేలకు పైగా మించి ఇటువంటి ధృవపత్రాలు లేకుండా డబ్బు తీసుకెళ్తున్నట్లైతే డబ్బును జప్తు చేయబడుతుందని, మండలంలోని ఎన్నికల నియమాలను పర్యవేక్షించడం కోసం ఎస్ఎఫ్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, అబ్జర్వర్స్, స్పెసల్ అబ్జర్వర్స్ లాంటి వారు గ్రామాల్లో తిరుగుతుంటారన్నారని, కాబట్టి ప్రతీ ఒక్కరూ నియమ నిబంధనలను పాటించి ఎటువంటి క్రిమినల్ కేసులకు పోకుండా ప్రశాంత ఎన్నికలకు తోడ్పడాలని కోరుకుంటున్నామన్నారు.

## వాడవాడలా హోలీ సందడి



*చుంచుపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*

రంగుల పండుగ రంగోలీ పర్వదినాన్ని ప్రజలు నిర్వహించుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా సహజ సిద్ధమైన రంగులు పూసుకోవడంతో వాడవాడలా హోలీ సందడి కనిపించింది. మండలంలోని విద్యానగర్ ఎన్‌కే నగర్, బాబూక్యాంప్, రామాంజనేయకాలనీ, వెంకటేశ్వర కాలనీ, నందాతండా, చుంచుపల్లి తండా, రామాంజనేయ కాలని, వెంకటేశ్వర కాలనీ, రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్, అంబేద్కర్‌నగర్, శ్రీ ఇంక్లైన్, పెనగడపలో వివిధ పంచాయతీల్లో మంగళవారం హోలీ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వీధి వీధినా చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగులు పూసుకుంటూ డప్పు వాయిద్యాలతో నృత్య ప్రదర్శనల మధ్య ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## హోలీ సంబురాల్లో ఎంపీపీ బదావత్ శాంతి



*చుంచుపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*

హోలీ సంబురాల్లో ఎంపీపీ బదావత్ శాంతి సోమవారం పాల్గొని మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... హిందూ పురాణాల ప్రకారం హోలీ పండుగను చెడుపై మంచి సాధించిన విజయంగా పరిగణిస్తారు. తెలుగు నెలల్లో చివరిది పాల్గుణ మాసం హోలీ పర్వదినం ప్రతీ సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని అన్నారు. చతుర్దశి నాడు కాముడి దహనం జరిపి మరుసటి రోజు పాల్గుణ పౌర్ణమి రోజున మీరు ప్రేమించే అందరి మధ్య ఆనంద ఉత్సాహాలతో ఈ రంగుల పండుగ సంబురాన్ని ప్రతీ ఒక్కరు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ హోలీ సంబురాల్లో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పీఎన్ఆర్ బర్డ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబురాలు



*చుంచుపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*

ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, పీఎన్ఆర్ బర్డ్ ట్రస్టు అమర్ ఆధ్వర్యంలో సోమవారం విద్యానగర్ కాలనీలో ఘనంగా హోలీ సంబురాలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ... వసంతాలకు స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ హోలీ పండుగ మీ జీవితాల్లో మరిన్ని రంగులు రావాలని మీరు ప్రేమించే వారు అందరితో ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగ సంబురాలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ హోలీ సంబురాల్లో స్థానికులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా రంగుల పండుగ- వాడవాడలా హోలీ సందడి

*చుంచుపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*

రంగుల పండుగ రంగోలీ పర్వదినాన్ని ప్రజలు నిర్వహించుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా సహజ సిద్ధమైన రంగులు పూసుకోవడంతో వాడవాడలా హోలీ సందడి కనిపించింది. మండలంలోని విద్యానగర్ ఎన్‌కే నగర్, బాబూక్యాంప్, రామాంజనేయకాలనీ, వెంకటేశ్వర కాలనీ, నందాతండా, చుంచుపల్లి తండా, రామాంజనేయ కాలని, వెంకటేశ్వర కాలనీ, రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్, అంబేద్కర్‌నగర్, శ్రీ ఇంక్లైన్, పెనగడపలో వివిధ పంచాయతీల్లో మంగళవారం హోలీ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వీధి వీధినా చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగులు పూసుకుంటూ డప్పు వాయిద్యాలతో నృత్య ప్రదర్శనల మధ్య ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## రామ భక్తులకు మజ్జిగ పంపిణీ



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*

ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. గణేష్‌టెంపుల్ నుంచి నవమి సందర్భంగా గోటితలంబ్రాలు తీసుకొని భద్రాచలం వెళ్లే భక్తులకు ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో సింగరేణి గెస్ట్ హౌస్ రోడ్డు ఎదురుగా ఉన్న పోచమ్మ గుడి వద్ద మజ్జిగ ప్యాకెట్లను, అరటిపళ్ళ పంపిణీ చేయడం జరిగింది. మత సామరస్యం వెల్లివిరిసే విధంగా తొలిసారిగా సేవా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీంల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూని మెహరున్నీసా, శ్వేత, సోనా, కనకదుర్గ, హెచ్ఎం జ్యోతిరాణి, బొడునద శ్రీనివాస్, విజయ్‌కుమార్, జానకి, కల్యాణి, బొడ్డు కవిత, ఉమా, అంజమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

## భద్రాద్రిరాములవారి సన్నిధిలో కొల్లు దంపతులు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*



భద్రాచలం రాములవారి సన్నిధిలో రాములవారి కల్యాణానికి తలంబ్రాలు బియ్యం సమర్పించి వసంతోత్సవంలో శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండల్‌రావు దంపతులు పాల్గొన్నారు.



అందరం ఆయురారోగ్యాలతో పసుపు కుంకుమలు, పిల్లాపాపలతో సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## కిన్నెరసాని క్రీడా పాఠశాలలో ఫైనల్ ఎంపికలు

పాల్వంచ, మార్చి 25 - (ప్రభాతవార్త):
ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమశాఖ వారి ఆదేశాల మేరకు మార్చి 5,6 తేదీల్లో నిర్వహించిన క్రీడా పాఠశాలల ఎంపికల్లో ఫైనల్ ఎంపికలకు ఎంపికైన బాలబాలికలకు ఈ నెల 26,27 తేదీల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు క్రీడల అధికారి గోపాలరావు, సహాయ క్రీడల అధికారి కొమరం వెంకటనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ బ్యాటరీ టెస్టులో ఎంపికైన బాలబాలికల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను తీసుకొని మంగళవారం ఉదయం 8 గంటలకు క్రీడా పాఠశాల కిన్నెరసాని క్రీడా ప్రాంగణంలో హాజరుకావాలని, బాలుర ఇంచార్జి బుగ్గ వెంకటేశ్వర్లు, బాలికల ఇంచార్జి అన్నం వెంకటేశ్వర్లు, ఆర్చరీ కోచ్ పద్దం రాంబాబు, నాగరాజులు (9618518907, 9912362053, 9625141831, 7989108234) మరింత సమాచారం కోసం సంప్రదించాలన్నారు.

## హోలీ వేడుకల్లో ఎడవల్లి



పాల్వంచ, మార్చి 25 - (ప్రభాతవార్త):
హోలీ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నేత ఎడవల్లి కృష్ణ నివాసంలో హోలీ సంబురాలు జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్లి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజర్ జగన్



పాల్వంచ అర్బన్, మార్చి 25 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం నియోజకవర్గ హోలీ సంబురాల్లో పాల్గొన్న విద్యానగర్ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ బదావత్ జగన్ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం హోలీ పండుగను చెడుపై మంచి సాధించిన విజయంగా పరిగణిస్తారని, తెలుగు నెలల్లో చివరిది పాల్గుణ మాసం హోలీ పర్వదినం ప్రతీ సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటి రోజు పాల్గుణ పౌర్ణమి రోజున హోలీ పండుగ జరుపుకుంటామని అన్నారు. పాల్వంచలోని తన నివాసంలో స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



ములకలపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త :
మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో హోలీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలంపాడు గ్రామంలో యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. పురవీధుల్లో తిరుగుతూ రంగులు చల్లి సందడి చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా జరిపారు.

## రంగులహోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి
## - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ, మార్చి 25 - (ప్రభాతవార్త):
రంగురంగుల హోలీ తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా సోమవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో కాంగ్రెస్ కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అధర్మంపై ధర్మం యొక్క విజయానికి ప్రతీకగా రంగులు చల్లుకుంటారన్నారు. ఈ రంగుల హోలీతో అందరి జీవితాలు సంబురమయం కావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా స్వామిజయంతి వేడుకలు



పాల్వంచ అర్బన్, మార్చి 25 - (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో పాల్గుణ మాసం ఉత్తర నక్షత్రం జన్మ నక్షత్రం సందర్భంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం తెల్లవారు జాము నుంచే దేవాలయంలో పూజారులు మాధవన్ నంబూద్రి, బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో గణపతి హోమం, పంచామృతాభిషేకం లాంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం జరిగింది. ఈ పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాలొనగని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, వేమారెడ్డి, ఎన్‌పీ చారీలు పాల్గొన్నారు.

## వంకాయలపాటి అంత్యక్రియల్లో కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన కొత్వాల



పాల్వంచ క్రైం, మార్చి 25 - (ప్రభాతవార్త):
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వంకాయలపాటి మురళీకృష్ణ అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన అంత్యక్రియలు సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని మురళీకృష్ణ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పట్ల వంకాయలపాటి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, బంధువులు పైడిపల్లి మనోహర్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, మచ్చా శ్రీనివాసరావు, నల్లమల సత్యం, పైడిపల్లి మహేష్, మెడికల్ భాను, గద్దె రాఘవయ్య, హరి సత్యనారాయణ పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## మండలంలో ఘనంగా హోలీ సంబురాలు



జూలూరుపాడు, మార్చి 25 - (ప్రభాతవార్త):
మండల కేంద్రమైన జూలూరుపాడుతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసిమెలిసి రంగులు జల్లుకున్నారు.



వివిధ రకాల రంగులను చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యువకులంతా బైకేలపై తిరుగుతూ తమస్నేహితులకు రంగులు చల్లారు. స్థానిక యువకులంతా ఒక చోట చేరుకొని డీజే పాటలకు స్టెప్పులేశారు. మహిళలు, యువతులు కూడా రంగులు చల్లుకుంటూ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా ఛండీహోమం



పాల్వంచ రూరల్, మార్చి 25 - (ప్రభాతవార్త):
మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం ఛండీహోమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న యాగశాలలో ఈ హోమం జరిగింది. ముందుగా మేళతాళాలు, వేద



మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం ఛండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. 23 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516 రుసుము చెల్లించి ఛండీహోమం జరిపించారు. ఆలయ ఈవో సుదర్శన్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

# రానున్న ఐదు రోజులు భగభగలే

### తల్లడిల్లుతున్న ప్రజానీకం
### ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

**రఘునాధపాలెం, మార్చి25, ప్రభాతవార్త:-** రానున్న ఐదురోజుల పాటు ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉంది. వాతావంణశాఖ వెల్లడించిన వివరాలను బట్టి చూస్తే మండుతున్న ఎండల వల్ల ప్రజానీకం తల్లడిల్లిపోతున్నారు. భానుడి ప్రతాపానికి ఇండ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. ఉదయం వేళల్లో పొగమంచు వాతావారణం నెలకొని ఉండటంతో పాఠశాలకు వెళ్లే విద్యార్ధిని విద్యార్ధులు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్చి చివరి వారంలో ఎండలు మండిపోవడంతో వృద్దులు సైతం జంకుతున్నారు. క్రమేపి ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఐదు రోజుల వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ ముందస్తుగానే వెల్లడించింది. పరిసర గ్రామాల్లో సైతం గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు 40 నుంచి 28



డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉంది. ఆగ్నేయ దిశలో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. గడిచిన 24గంటల్లో పగటి ఉష్ణోగ్రతలు వీపరితంగా పెరిగాయి. ప్రతి ఏడాది ఏప్రిల్ నుండి మే మాసంలో ఎండలు ఉద్రుతి ఆనవాయితిగా ఉంటుంది. ఈ సారి మాత్రం ముందుగానే ఎండల ప్రభావం ముంచుకొస్తుంది. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెరువులు ఎండిపోయి, నెరళ్లబారి చుక్కనీరు కూడా లేకపోవడంతో పల్లెసీమలు వాతవరణం కూడా ఒక్కసారిగా వేడిక్కింది. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు సైతం మండుటెండల వల్ల నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నప్పటికి పిల్లలు సైతం రావడానికి జంకుతున్నారు. రోజువారి వ్యవసాయ కూలీలు మిరపతోటల్లో పనులకు వెళ్లాలన్నా వెళ్లలేకపోతున్నారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పును బట్టి చూస్తే భానుడి ప్రతాపంలో ప్రజలు అల్లాడిపోతున్న కనీసం గృహాల్లో సైతం ఎండవేడిమి తట్టుకోలేక ఆరుబయట చెట్ల క్రింద కాలం గడుపుతున్నారు. ఉక్కపోతతో ఊపిరాడక మంచాల్లో ఉన్న వృద్దులు సైతం మదనపడుతున్నారు. ఈ ఎండలు క్రమేపి తగ్గుముఖం పట్టని యెడల వృద్దాపంలోని వృద్దులు పిట్టల్లా రాలిపోయే అవకాశం ఉంది. గ్రామాల్లో పూరిండ్లు, రేకుల క్రింద నివశిస్తున్న ప్రజలు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.



## భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారికి బంగారు హారం బహూకరణ

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారికి పట్టణానికి చెందిన దేశరాజు శంకర్రావు, రూపశ్రీ దంప తులు బంగారు హారాన్ని బహూ కరించారు. సోమ వారం సీతమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా ఈ హారాన్ని బహూకరిం చినట్లు శంకర్రావు తెలియజేశారు. హారాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ హారం విలువ రూ.2,25,000లు ఉంటుందని వెల్లడించారు.

## గోటి తలంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ

### -2వేల మందికి అన్నదానం చేసిన నృసింహా సేవా వాహిని

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** ప్రతి నిత్యం ఆధ్యాత్మిక సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహా సేవా వాహిని సోమవారం భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం హోలి పర్వదినాన ప్రతి గడప రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ. ఈ సంవత్సరం అనేకమంది భక్తులు



పాదయాత్రగా భద్రాద్రికి రావడం జరిగింది. రామయ్య సేవలో మన వంతు సేవలు అందించాలని నృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తుల కొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సుమారు రెండు వేల మందికి అన్నప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది. శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు డా.కృష్ణచైతన్య స్వామి మాట్లాడుతూ .. రాములు నడియాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హోలీ పర్వదినాన మజ్జిగ మంచినీరు, పానకం, అన్నప్రసాదం అందిస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రగా వెళ్లి గొటి తలంబ్రాలు సమర్పణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని నర్సపురం గ్రామంలో ఉన్న వదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం నుండి గొటి తలంబ్రాలను సోమవారం పాదయాత్రగా తీసుకొని భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆ ధ్వర్యంలో భక్తుల బృందంగొటితలంబ్రాలను అందించారు.

**-డబ్ల్యూఎల్ రేగుపల్లి నుండి గొటి తలంబ్రాలు..**

మండల పరిధిలోని డబ్ల్యూఎల్ రేగుపల్లి గ్రామంలో హిందూ సంఘం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో గొటి తలంబ్రాలను భద్రాచలంలోని రామాలయం సన్నిధికి తీసుకువెళ్లారు. శ్రీ రామనవమిని పురస్కరించుకొని తయారు చేసిన గొటి తలంబ్రాలు పలువురు గ్రామస్తులు, భక్తులు బృందంగా ఏర్పాడి స్వామివారి ఆలయానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాణి, సావిత్రి, సరోజిని, సుధరాణి, నాగేశ్వరి, రత్నకుమారి, వెంకటరమణ తదితర భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సంతాన వేణుగోపాల స్వామి తిరుకళ్యాణం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో గోదావరి నదీతీరాన కొలువైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి తిరుకళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణలు, మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12:06 గంటలకు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. తాళ్లూరి రాజాశ్రీకృష్ణ గాయత్రీ, తాళ్లూరి జయశేఖర్ నీలిమ దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కళ్యాణంలో తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యతో పాటు ఎన్నారైలు డాక్టర్ అనితారాణి గొట్టిఆపటి ప్రవీణ్‌కుమార్, ట్రసస్ట డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయ రేణుక దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు వైభవంగా ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామివారికి తాళ్లూరి కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణానికి వచ్చిన భక్తులకు భారీగా అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ



సర్పంచ్ కొర్సా లక్ష్మి, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రమేష్, చేకూరి ప్రసాద్, మదపాటి ప్రకాష్, మోహనరావు, తాళ్లూరు జగన్నాధరావు, మహంకాళి రామారావులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.


**-కన్నుల పండుగ అద్భుత వెంకటేశ్వర స్వామివారి కళ్యాణం**

నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం హోలీ సందర్భంగా సోమవారం కన్నుల పండుగ నిర్వహించారు. వేద పంఇతులు మంత్రోచ్ఛరణతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ పురవీధులలో కోలాటం నృత్యాలతో ఉత్సవమూర్తులను ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షిలోహు మిన్నిసీస్ ఆధ్వర్యంలో 15 బోరింగ్ పంపులు ఏర్పాటు

### -రూ.7.50 లక్షలతో పనులు ప్రారంభం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** షిలోహు మినిస్ట్రీస్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బోరింగ్ పంపుల ఏర్పాటు పనులను షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక



ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గల ప్రార్ధనా మందిరాల్లో నీటి వసతుల సదుపాయం నిమిత్తం షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 15 బోరింగ్ పంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రార్ధన మందిరాలతో పాటు ఆయా కాలనీలో గ్రామస్తులకు నీటి సమస్య తీర్చాలని బోరింగ్ పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ 15 బోరింగ్ పంపులకు రూ.7.50 లక్షలు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు, వీ.ఆర్.పురం, కూనవరం, ఎటపాక, పినపాక, అశ్వాపురం, కనకగూడెం, బూర్గంపహాడ్ తదితర ప్రాంతాలలో ఈ బోరింగ్ పంపులు ఏర్పాటుతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ హైద్రాబాద్ బృందం సభ్యులు, చింతల ప్రవీన్‌కుమార్, స్టీవ్ఎలియట్ ములక, షాలోమ్ రాజు, భద్రాచలం, బూర్గంపహాడ్ పాస్టర్‌లు, మోతుకూరి సైమన్, డి.పెద్దారావు, టీ.మహిమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ టిక్కెట్ల విక్రయాలు ప్రారంభం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సన్నిధిలో ఏప్రిల్ 9 నుంచి ఏప్రిల్ 23 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 17న శ్రీసీతారాముల వారి కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరగనుంది. సాంప్రదాయబద్దంగా ప్రతి ఏటా జరిగే ఈ ముఖ్యమైన వేడుకలకు సంబంధించి దేశనలుమూలల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు భద్రాద్రి వస్తారు. శ్రీసీతారాముల, శ్రీరామ పట్టాభిషేకం వేడుకలను కళ్ళారా వీక్షించే భక్తుల కోసం దేవస్థానం ఆన్‌లైన్‌లో టిక్కెట్ల విక్రయం చేస్తుంది. ఆ ప్రక్రియ సోమవారం నుంచి మొదలైంది. రూ.7500లు, రూ.5000, రూ,2500, రూ.1116లు, రూ.516లు, తదితర సెక్టార్‌లకు సంబంధించి టిక్కెట్ విక్రయాలు ప్రారంభం అయ్యాయి. కాగా .. త్వరలో ఆఫ్‌లైన్‌లో భద్రాచలంలో టిక్కెట్ల విక్రయం జరపనున్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబురాలు

## రాజస్థానీ సమాజ్, రాజస్థాన్ నవ యువక మండలి ఆధ్వర్యంలో



కార్పొరేషన్, మార్చి25, ప్రభాతవార్త:- ఓం శ్రీకృష్ణ గోశాల గొల్లగూడెం నందు రాజస్థానీ సమాజ్, రాజస్థాన్ నవ యువక మండలి ఆధ్వర్యంలో హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్ నవయువక మండలి, వైష్ణయే సమాజ్ వారు హోలీ సందర్భంగా ఆహ్వానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాధవసేవ,గోసేవ పర్యావరణంని రక్షించుకోవడంలో మూగజీవాలైన గోవుల సంరక్షణలో శ్రద్ద వహించడం ఐక్యతగా ఉండటం సమాజంలో వారికంటూ ఒక ప్రత్యేకత ఉందన్నారు.రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో నగర మేయర్‌ని శాలువాతో సత్కరించుకోవడం జరిగింది.అనంతరం అన్నప్రసాద వడ్డింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోశాల నిర్వహకులు చైన్‌సింగ్ రాజ్ పురోహిత్, ఓం నారాయణ ఖండేల్ హాల్, కేసా హనుమంతరావు, బీష్ణవి సమాజ్ అశురాం,ప్రకాష్, సురేష్, విక్రమ్, మంగీలాల్, ఆశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్లో సందడే సందడి



క్రైం ఖమ్మం, మార్చి25, ప్రభాతవార్త:-



నగరంలోని జిల్లా పోలీస్ కమీషనరేట్ కార్యాలయ ఆవరణంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పోలీస్ కమీషనరేట్‌లో కమీషనర్, సిబ్బంది ఆడిపాడి ఈలలు వేస్తూ, స్టేప్పులు వేసి ఉద్యోగుల సోదరభావంతో చిన్నపెద్ద తేడా లేకుండా ఐకమత్యంగా హోలీ జరుపుకున్నారు. కమీషనర్ దంపతులు ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి నరేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ప్రసన్నకుమార్, ఏఆర్‌ఏసిపిలు నరసయ్య,సుశీల్‌సింగ్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, కామరాజు,శ్రీశైలం,సురేష్, అప్పలనాయుడు, శ్రీహరి,రమేష్ తదితర అధికార సిబ్బంది చేతులు కలుపుతూ ఉత్సాహంగా హోలీ సందడి చేశారు.

## పల్లెల్లో వెల్లివిరిసిన హోలీ సంబరాలు





రఘునాథపాలెం, మార్చి25, ప్రభాతవార్త:- రఘునాథపాలెం మండల వ్యాప్తంగా పల్లె సీమల్లో హోలీ సంబరాలు వెల్లివిరిశాయి. చిన్నపెద్ద తారతమ్యం బేదాలు లేకుండా హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అధికారులు ఉద్యోగులు సిబ్బంది హోలీ సంబరాల్లో మునిగిపోయారు. పోలీస్ యంత్రాంగం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో చెరువుల వద్దకు వెళ్లేవారని కనిపెడుతూ తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. విద్యార్దిని విద్యార్దులు యువతి యువకులు తల్లిదండ్రులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పేరుబోయిన వెంకన్న, మూడు రమేష్, శ్రీనివాస్, ఉపేందర్, రమేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలు ఉన్నట్లా, లేనట్లా...!!

**మిల్లుల్లో సియంఆర్ ధాన్యం నిల్వపై అనుమానాలు**

**మిల్లింగ్ సామర్ధ్యానికి మించి కేటాయింపులు**

**కేటాయింపుల్లో అధికారులపై ఆరోపణలు**



ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: కస్టంమిల్లింగ్ రైస్ (సియంఆర్) కోసం జిల్లాలోని 64 మిల్లులకు ధాన్యాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులు కేటాయించారు.వాటిలో అత్యధికంగా ధాన్యం బియ్యం ఆడించి సదరుశాఖకు అప్పజెప్పలేదని తెలుస్తోంది.అయితే ఆ ధాన్యం నిల్వలు మిల్లుల్లో లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దాదాపు రెండు సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు మిల్లింగ్ కోసం కేటాయించిన మిల్లుల్లో ఉండాలి.కాని ఆయా నిల్వలు లేవని కొన్నిమిల్లుల యజమానులు ఆధాన్యం నిల్వలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.2023 రబీ, 2024ఖరీప్ సీజన్లకు సంబంధించిన ధాన్యం లక్షలాది టన్నులు ఆయా మిల్లులకు సియంఆర్‌కోసం కేటాయించారు. కొన్ని మిల్లులకు మిల్లింగ్ కెపాసిటికి మించి కేటాయింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.మిల్లర్లు తమ మిల్లు సామర్ధ్యానికి మించి ధాన్యాన్ని కేటాయించే విధంగా పౌరసరఫరాలశాఖ అధికారులను మెప్పించి ఒప్పించే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారనే అంశంపై చర్చ జరుగుతోంది. జిల్లాలో అత్యధికంగా కొణిజర్లలోని ఒక మిల్లుకు 363ఏసికెల ధాన్యం కేటాయించారు.ఒక ఏసికె అంటే 290క్వింటాళ్లు దాదాపు 1000క్వింటాళ్లకు పైగా దాన్యం ఆడించే సామర్ధ్యం కొణిజర్లలోని ఆ మిల్లుకు ఉందా...? లేదని కొందరు అంటున్నారు... ఇది ఉదాహరణ మాత్రమే జిల్లాలోని అనేక మిల్లులకు వాటి సామర్ధ్యానికి మించి సియంఆర్ కోసం ధాన్యం కేటాయింపులు జరిగాయి.అయితే ఆ ధాన్యం బియ్యం ఆడించి ఇప్పటికే పౌరసరఫరాలశాఖ ద్వారా ఎఫ్‌సిఐ గోడౌన్‌లో నిల్వ చేయాల్సి ఉంది.కాని అత్యధిక ధాన్యం మిల్లుల్లో బియ్యం ఆడించకుండా నిల్వలు ఉంచారు.ధాన్యం నిల్వలు అధికారుల రికార్డుల్లో ఉన్నట్లు చెబుతున్నప్పటికి కొన్ని మిల్లుల్లో ఆ నిల్వలు లేవని తెలుస్తోంది.ఈ అంశంపై ఆయా మిల్లుల్లో సమగ్రంగా విచారణ జరిపితే రెండు సీజన్లకు సంబంధించిన లక్షలాది టన్నుల దాన్యం నిల్వలు ఉన్నాయా లేక దుర్వినియోగం అయ్యాయా అనే అంశం తెలుస్తుందని కొందరు అంటున్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశిస్తే దీనిపై నిజాలు నిగ్గుతేలే అవకాశం ఉంది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## జేఎన్‌యు విద్యార్థి సంఘం ఎన్నికల్లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ విజయం

**పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్**




కార్పొరేషన్, మార్చి25,ప్రభాతవార్త:- దేశ రాజదాని న్యూఢిల్లీలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్శిటీ జవహర్ లాల్ నెహ్రు యూనివ ర్శిటీలో లెఫ్ట్‌ప్యానెల్ విజయం సాధించడం పట్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మంజిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ మాట్లాటడుతూ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న బిజేపికి దానికి వత్తాసు పలుకుతున్న ఏబివిపికి చంపపెట్టులాంటిదన్నారు. నకిలీ దేశభక్తి జాతీయత పేరుతో వచ్చి కార్పొరేట్ విధానాలను 10సంవత్సరాల పాలనా కాలంలో బిజేపి పార్టీ అవలంభించిందన్నారు.కార్పొరేట్ కంపెనీలకు 25లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, పేద ప్రజలపై పనుల భారాన్ని మోపిందన్నారు.నూతన విద్యా,విధానంతో పేద విద్యార్దులకు విద్యను అందకుండా చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏబివిపి కుట్రచేసి బిజేపి మతోన్మాద,ఫాసిస్టు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జేఎన్‌యు విద్యార్ది నాయకులను అనేకమందిని అక్రమ కేసులు మోపి జైలుకు పంపిందన్నారు.అనేకసార్లు ప్రగతిశీల వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై భౌతికదాడులు చేసిందన్నారు.అయినా ఎక్కడ వెనుతిరగకుండా విద్యార్దులు పోరాడి బిజేపి కుట్రలను తిప్పికొట్టారన్నారు.ప్రపంచ బ్యాంక్ అకౌంట్‌లను నిలిపివేయడం ద్వారా తన ఫాసిస్టు చర్యలను వేగవంతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి జేఎన్‌యు విద్యార్దులు తమ ప్రతిష్టాత్మకమైన తీర్పు ద్వారా బిజేపికి చెంపపెట్టులాంటిదన్నారు.గెలిచిన యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్‌కు అభినందనలు తెలుపుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే స్పూర్తితో దేశ వ్యాప్తంగా విద్యార్దులు బిజేపి పార్టీని ఓడించాలని వారు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## గర్భిణులకు మాతృత్వ కానుక

**కేంద్రప్రభుత్వం తీపికబురు**

**మూడు విడతలుగా ఆర్థిక సహాయం**

రఘునాథపాలెం,మార్చి25, ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రప్రభుత్వం మహిళలకు తీపికబురు ప్రకటన విడుదల చేసింది.గర్భం దాల్చిన మహిళల కోసం మాతృత్వ కానుక కింద పథకాన్ని ప్రవేశపెట్టింది.ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పదకం కింద గర్భిణి మహిళలకు రూ.11వేలు ఉచితంగా అందజేయనుంది. ఈ పదకం ద్వారా మహిళ గర్భందాల్చిన నాటి నుంచి బిడ్డపుట్టే వరకు పదకంలో అర్హులుగా పరిగణిస్తారు.మూడు విడతలుగా ఈ సాయాన్ని డిబిటి ద్వారా మహిళల పేరుతో బ్యాంకు ఖాతాలో జమచేస్తారు.గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళకు ఇది ఒక వరం లాంటిది.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఈ పథకం వల్ల మహిళలకు కొంత ఉపశమనం కలుగుతోంది.గ్రామాల్లోని ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా ఎఎన్‌ఎమ్‌లు ఆశావర్కర్లు, గర్భిణీస్త్రీల పేర్ల నమోదు నాటి నుంచి ప్రసవం జరిగే వరకు ఈ పథకం కింద ప్రతి ఒక్కరిని క్రోడికరించి నమోదు చేయడం ద్వారా అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.గర్భిణి మహిళలకు ఇది ఒక వరంగా భావించవచ్చు అని చెప్పవచ్చు.త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి మహిళల పేరుతో వరం కురిపిస్తూ మాతృత్వ వందన యోజనకు శ్రీకారం చుట్టడం విశేషం.ఏది ఏమైనా ఈ పథకం అమల్లోకి వచ్చిన వెంటనే గర్భిణీ స్త్రీలు బిడ్డ పుట్టే వరకు లభించే ఆర్ధిక సహాయంతో ఆ కుటుంబాల్లో కొంత ఊరట కలిగిస్తుంది.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# హోలీ రంగోలీ..రంగోలీ...

**-ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు**

**-హోలీ వేడుకల్లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*





మణుగూరు మండల ప్రజలు ఆనందోత్సవాలతో సోమవారం హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. అందరూ రంగులు పూసుకుని ఆనందం పంచుకున్నారు. యువత ఆనందోత్సవంతో రంగులు జల్లుకుని కేరింతలు కొట్టారు. ఆయా పార్టీల, యూనియన్ల కార్యాలయాల్లో నాయకులు హోలీ సంబురాలు జరుపుకున్నారు. యువకులు, పిల్లలు ఆటాపాటలతో మస్త్‌గా ఎంజాయ్ చేసారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హోలీ సంబురాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లోకి కొత్తదనాన్ని ఆహ్వానించే హోలీ పండుగ భారతీయ సంప్రదాయమని, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరస్పర ప్రేమ, సహృద్భావం, ఆప్యాయతలు హోలీ పండుగ సందేశాలను ఇస్తాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి రంగులు జల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు హోలీ సంబురాలు జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ముస్లింలకు బియ్యం పంపిణీ

*కరకగూడెం,ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పేద ముస్లింలకు బియ్యం వితరణ..ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ వారి ఆద్వర్యంలో ఆ సంస్థ సభ్యులు గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా సోమవారం కరకగూడెం మండల కేంద్రంలోని పేద ముస్లింలు 50 మందికి ఒక్కొక్కరికి 20 కేజీల బియ్యం చొప్పున 10 క్వింటాల బియ్యం పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ మాసంలో 30 రోజులు భక్తి శ్రద్దలతో ఉపవాసదీక్షలు చేసి అనంతరం రంజాన్ పండుగను జరుపుకుంటారు.పండుగ పూట ఎవరూ పస్తులు ఉండకూడదని అందరు ఆనందంగా పండుగ జరుపుకోవాలని ప్రాణిక్ హీలింగ్ సంస్థ ఆద్వర్యంలో పేద ముస్లింలకు బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. సంస్థ సభ్యులు ఫారుఖ్.తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో సోమవారం హోళి పండుగను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆద్వర్యంలో శ్రీ వేంటేశ్వర కళ్యాణం మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి,రమ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రాములోరి కళ్యాణానికి గోటితలంబ్రాలతో బయలుదేరిన మహిళలు

*అశ్వాపురం,మార్చి25,ప్రభాతవార్త.*



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో ఏప్రిల్17న జరిగే శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణంలో సమర్పించేందుకు గోటితో వలిచిన తలంబ్రాలతో మొండికుంట మహిళలు సోమవారం కాలినడకన బయలుదేరారు.గత నెలరోజులుగా గ్రామానికిచెందిన తొవిటి అనసూర్య బద్దం కళావతి ముస్కు ధనమ్మ పులసాని మాధవి తొవిటి ఉమ మొండికుంటలోని రామాలయంలో నిష్టగా గోటి తలంబ్రాలను వలిచి సోమవారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జై శ్రీరామ్ నినాదాలతో కాలినడకన భద్రాచలం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో బద్దం మల్లారెడ్డి తాటిపాముల ఐలయ్య కొల్లు లింగారెడ్డి పాటి వెంకటరెడ్డి గోసుల రాములు తొవిటి యాదగిరి పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో శ్రీ కోదండరామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తొలుత వేదపండితులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*



ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షలకు అనారోగ్య కారణాలతో హాజరు కాకపోయిన నేపథ్య ంలో మనస్థాపానికి గురైన విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... మణుగూరు మండల పరిధిలోని సమితి సింగారం గ్రామానికి చెందిన యాప శ్రావన్‌కుమార్(16) ఇంటర్ పరీక్షల్లో గైర్హాజరు కారణంగా మనస్థాపంతో ఇంట్లో తల్లి లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నివాసం ఉంటున్న యాప శ్రావన్‌కుమార్(16) ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం తన గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రావన్ ఉరివేసుకున్న సమయంలో అతడి సోదరుడు, అమ్మమ్మ ఇంట్లో ఉన్నప్పటికీ సమయానికి గుర్తించలేకపోయారు. గది తలుపులు వేసి ఉండటంతో శ్రావన్‌ను తలుపులు తీయాలని కొట్టినప్పటికీ స్పందించకపోవడంతో చుట్టుపక్కల వారి పిలువగా తలుపుతు తెరిచే సమయానికి శ్రావన్ మృతదేహమై కనిపించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

## మణుగూరు లయన్స్‌కు అవార్డులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*



మణుగూరు లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట పండింది. ఇటీవల కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన రీజియన్ మీట్‌లో 11 క్లబ్‌లలో మణుగూరు లయన్స్ క్లబ్‌కు బెస్ట్ సర్వీస్ క్లబ్‌గా, ఉత్తమ రీజియన్ ప్రసిడెంట్ అవార్డు గాజుల పూర్ణచందర్‌రావు అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ రీజియన్ సెక్రటరీగా మీరా హుస్సేన్, బెస్ట్ సపోర్టు చార్టర్డ్ ప్రసిడెంట్‌గా పిల్లారిశెట్టి హరిబాబు, సెంకడ్ ట్రెజరర్‌గా అడబాల నాగేశ్వరరావులకు అవార్డులు లభించినట్లు మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు సోమవారం తెలిపారు.

## ఇష్టారాజ్యంగా షిప్టులు మార్పులు

**-కార్మికులను ఇబ్బందులు పెడుతున్న ప్రాజెక్టు ఆఫీసర్**

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో ప్రాజెక్టు ఆఫీసర్ తన ఇష్టారీతిన కార్మికుల షిప్టు మార్పులు చేస్తున్నారని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సి న అధికారి షిప్టు మార్పులు చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తురని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, యూనియన్ నాయకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏరియాలో గెలుపొందిన ఐఎన్‌టీయూసీ యూనియన్‌ను పట్టించుకోవడం లేదని అన్నారు. ఏఐటీయూసీ నాయకులు చెప్పినట్లు ప్రాజెక్టు ఆఫీసర్ షిప్టు మార్పులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారి తన తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, పినపాక ఎమ్మెల్యే, సింగరేణి సీఅండ్ఎండీ, ఐఎన్‌టీయూసీ కేంద్రనాయకత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు గట్టయ్యయాదవ్, ఎస్.రాములు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా హోళి సంబురాలు



*గార్ల, మార్చి25 ప్రభాతవార్త:*

ప్రకృతి పరమైన వివిధ రంగులను, కుంకుమలను చల్లుకొని మండలంలోని యువతి యువకులు, మహిళలు, ప్రముఖులు, నాయకులు సోమవారం ఆనందోత్సవాల నడుమ హోళి ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా పౌర్ణమికి ముందు రోజు పరమేశ్వరుడు తన మూడోకన్ను తెరిసి కాముడిని భస్మీపటలం చేసినందుకు గాను ప్రతి యేటా హోలి ముందు రోజు రాత్రి కాముడిని దహనం చేయడం ఆనవాయితిగా వస్తుందని పురాణాలు చెపుతున్నట్లు ప్రముఖులు పెర్కొన్నారు. పిల్లలు వారం పాటు ఆడుకున్న హోలి కర్రలతోను, యువత, ప్రజలు పౌర్ణమి ఆదివారం రాత్రి గడ్డితో బొమ్మను చేసి దహనం చేశారు, స్థానిక నెహ్రుసెంటర్‌లో ప్రముఖులు పిడకలు, కర్రలు పేర్చి కాముడిని దహనం చేయడం మరుసటి రోజున హోళీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేంద్రంలో వివిధ పార్టిల నాయకులు, యువత, ప్రముఖులు, బావలు, మరిధి, వదిన మరదల్లు వరస, స్నేహితులు ఒకరి నోకరు కలుసుకొని రంగులు చల్లుకొని హోళీపండుగను సంబురంగా జరుపుకున్నారు. మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ గ్రామంలోని మహిళలతో కలిసి రంగులు చల్లుకొని మండల ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హోళీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## సిపిఐ ఆద్వర్యంలో ముస్లీం సహోదరులకు ఇఫ్తార్

*గార్ల, మార్చి25 ప్రభాతవార్త:*



మండల పరిధి మద్దివంచ గ్రామంలో సిపిఐ పార్టి ఆద్వర్యంలో ముస్లీం సహోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలలో భాగంగా ఆదివారం సాయంత్రం ముస్లీం సహోదరులు స్థానిక మసీదులో భక్తిశ్రద్దలతో ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి ముఖ్యఅతిధిగా పాల్గొని, పార్టి రాష్ట్రసమితి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులతో కలిసి ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులు రాగం రమేష్, సారిక శ్రీనివాస్, ధూపాటి జనార్ధన్, మాగం లోకేష్, పొన్నం వెంకన్న, లావూడ్య భీముడు, ధరావత్ వీరన్న, ముస్లీం సహోదరులు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

## ఆలేరు మొత్తం నా కుటుంబమే -ప్రభుత్వ విఫ్ అయిలయ్య

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గం మొత్తం నా కుటుంబమేనని ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాగాయపల్లి తండాలో హోలీ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. హోలీ పండుగ రోజున గిరిజన తండాల్లో సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ అదృష్టాన్ని కల్పించారని అన్నారు. తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తండాలో పండుగ వాతావరణం ఉందని అన్నారు. తండా నుండి కరకపట్ల వరకు రోడ్డు వేయిస్తానని అన్నారు. ఎలక్షన్ కోడ్ తర్వాత సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేస్తామని అన్నారు. 100 రోజుల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని కోటి రూపాయల రుణాన్ని ఇస్తామని అన్నారు. తండాకు 30 నుండి 40 ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు, పెన్షన్ లేని వారికి పెన్షన్ అందజేస్తామన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు తండాకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. వాటర్ ఫిల్టర్‌ను కూడా అందజేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తామన్నారు. ఐదు సంవత్సరాలు గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలన్నారు. హోలీ పండుగ రోజున తండా ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి తండాకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు రాబోవుకాలంలో అందజేస్తారని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధిని గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఆలేరు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి మధుసూ దన్ రెడ్డి, ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

*మరిపెడ,మార్చి25,ప్రభాతవార్త*



హోలీ పర్వదిన వేడుకలు మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే వయోబేధం లేకుండా పిల్లలు, యువతీ యువకులు, వృద్దులు, మహిళలు సైతం హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. రంగులను ఒకరికొకరు చల్లుకుంటూ హోలీ నిర్వహించుకున్నారు. తెలంగాణ ప్రజలు సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారాలను బట్టి ఆయా గ్రామాల్లో తెల్లవారుజామునే బొడ్రాయి గ్రామ ప్రధాన వేడుకలలో కామదానం జరిపారు. సాయంత్రం పూట వివిధ గ్రామాల నుండి వచ్చి భక్తులు ఆలయాల్లో పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## వైభవంగా సంతాన వేణుగోపాలస్వామివారి కల్యాణం



*జూలూరుపాడు, మార్చి 25 - ప్రభాతవార్త:*

మండలంలోని కాకర్ల గ్రామంలో పాలగుట్టపై వేంచేసిన ఉన్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామివారి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, అలంకరణలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, గోత్రనామార్చన పూజలు వేదపండితులు జరిపించారు. రాత్రి 8.30 గంటలకు స్వామివారివాకి కల్యాణ క్రతువును జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జూలూరుపాడు గ్రామంలో వేణుగోపాల స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని తిలకించారు.

## ఉచిత ఆరోగ్యశిభిరం

*కేసముద్రం రూరల్,మార్చి25,ప్రభాతవార్త*

లయన్స్‌క్లబ్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో సోమవారం తీగలవేణి, అర్పణపల్లి గ్రామాల్లో లయన్ దివంగత వేం పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్ధం మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించారు. వివిధ విభాగాలలో వైద్యులు పాల్గొని ప్రజలకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ మందులను సీనియర్ లయన్ బాల్నే భరత్‌బాబు, లయన్ తల్లం సుధాకర్, లయన్ రాయభారపు వినోద్, ఆనంద్, శ్రీరామ్ శివాజిలు స్పాన్సర్ చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా హోలీ వేడుకలు





*ఇల్లెందు అర్బన్ మార్చి 25, ప్రభాతవార్త :*

ఇల్లెందు పట్టణంలో హోలీ వేడుకలకు సోమవారం ఘనంగా ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం హోలీ వేడుకలు నిర్వహించారు. యువకులు కేరింతలు



కొడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంపై రంగులు పూయటమే కాదు... తలపై కోడిగుడ్లు పగలకొట్టి రంగులు



చల్లుకుంటూ సందడి చేశారు. గ్రామాల్లో హోలీ ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. బంజరా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హోలీని జరుపుకుంటే చిన్న పిల్లలు రంగు నీరు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.

## అంత్యక్రియలు నిర్వహించిన ఆశ్రమ నిర్వాహకులు

*భువనగిరి ప్రభాతవార్త:*

అనాధ వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించి ఓ ఆశ్రమ నిర్వాహకులు మానవత్వం చాటుకున్న సంఘటన భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయగిరి సహృదయ అనాధ ఆశ్రమంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చంఎదిన చంద్రకళను హిందూ సాంప్రదాయ ప్రకారం ఆశ్రమ నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు. నిర్వాహకులు యాకుబీ కుండ పట్టి దహన సంస్కారాలు చేశారు. మానవత్వం చాటుకున్న యాకుబిని పలువురు అభినందించారు. యాకుబ్ బీ చంద్రకళ లాంటి సుమారుగా 200 మంది అనాధలక ఇలా దహన సంస్కారాలు నిర్వహించారు.

## తల్లాడలో హోలీ సంబరాలు





*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

హోలీ సందర్భంగా మండలంలోని పిల్లలతో పాటు పెద్దలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం



నుండి మధ్యాహ్నం వరకు పిల్లలు, పెద్దలు ఎండను సైతం లెక్కచేయకుండా రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. మల్సూరుతండాలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి గిరిజన మహిళలతో కలిసి హోలీ డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక పూజలు



*కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త*

హోలీ పండుగను పురస్కరించుకుని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కల్లూరు పెద్ద చెరువు కట్ట మీదగల శ్రీ శివాంజనేయస్వామి వారి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, బాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, టి. నరసింహారావు, తురాబ్ అలీ, నోటి కృష్ణారెడ్డి, బొప్పన శ్రీనాథ్, పాపబత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా భూమండ్ల సతీష్ నియామకం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన భూమండ్ల సతీష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల యువ మోర్చా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జనమే జయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్ల అశోక్, దండు ఉపేందర్, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల కార్యదర్శి బండి కిషన్, కృసాగల మహేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, గడ్డం రమేష్, భూమండ్ల మురళి, గాజుల బంగారి, బాల్ద అజయ్, భూమండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త*

దమ్మపేట మండల వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగలను ఒకరినొకరు జల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని మల్కారం, పట్వారిగూడెం, గండుగులపల్లి, సుధాపల్లి, మల్లారం, మొద్దులగూడెం, ముష్టిబండ తదితర గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా వేడుకలను చేసుకున్నారు.

## రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

దమ్మపేటకు చెందిన రామ భక్తులు ఎంతో భక్తిప్రపత్తులతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణమహోత్సవానికి గోటితో ఒలిచిన తలంబ్రాలను సిద్ధం చేశారు. భక్తబృందం ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి వీటిని ఒలవడం జరిగింది. కాగా సోమవారం భద్రాచలం దేవాలయంలో సమర్పించేందుకు గాను భక్తబృందం గోటితలంబ్రాలను తీసుకొని వెళ్ళారు. భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి వేడుకలలో స్వామివారి కల్యాణమహోత్సవంలో తలంబ్రాలను వినియోగించనున్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన జారె



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలానికి చెందిన వారు సత్తుపల్లి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ సోమవారం పరామర్శించారు. మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కోండ్రు శ్రావణ్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌లో గాయపడి సత్తుపల్లి వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సత్తుపల్లి వెళ్ళిన జారె వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని సూచనలు చేశారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## . వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన వేడుక



*దమ్మపేట రూరల్ ,మార్చి 25 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి శ్రీరాముల నర్సింహాచారి ఆధ్వర్యంలో ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు ప్రత్యేకంగా తయారు చేయించిన అయ్యప్ప స్వామి కేక్‌ను కట్ చేశారు. ఉదయం 5 గంటలనుండే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీక్ష చేసిన భక్తులు అయ్యప్ప జన్మదిన వేడుకలలో భజనలు చేస్తూ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిపే ఈ వేడకలను తిలకించడానికి పరిసరాలనుండి అయ్యప్ప దీక్షాదారులు వచ్చి పండుగ వాతావరణంలో కేక్ కటింగ్ చేసి ఉత్సాహంగా పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఇదే మాదిరిగా ఏప్రియల్ 14న విషు పూజ కూడా నిర్వహిస్తామని, మే 5న జరిగే అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవానికి మండలంలోని పరిసరాలనుండి, ఇతర ప్రాంతాలనుండి భక్తులు వేలాదిగా పాల్గొనాలని ఆయలకమిటీ చూర్మన్ కోరారు. కార్యక్రమంలో ఆలయఅర్చకులు, భక్తులు కొంకా శ్రీనివాసరావు, పసుమర్తి సోమేశ్వరరావు, పసుమర్తి శ్రీనివాసరావు, అడపా సాయి, చెన్నారావు, యార్లగడ్డ సూరిబాబు, పరిటాల రాంబాబు, తాళ్ళ శ్రీనివాసరావు, గంగాధర శ్రీనివాసరావు, మురళీ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో హోలీ వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, మార్చి 25 ప్రభాతవార్త*

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు చిన్న, పెద్ద తేడా లేకుండా వివిధ రకాల రంగలను ఒకరినొకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. యువతీ యువకులు, చిన్నారులు, తదితరులు మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పేరాయిగూడెం, నారంవారిగూడెం, అచ్యుతాపురం, గుర్రాలచెర్వు, ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, కొత్తూరు, అనంతారం గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా



హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా పలు వీధుల్లో రంగులతో యువత, చిన్నారులు సందడి చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బాబోయ్ ఎండలు అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలు

**కారేపలి, మార్చి 25, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు. ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 42డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శితల పానీయాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధికం కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వినియోగం మరింత పెరగడంతో



ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి. తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతో నానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారులు పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటి కన్నా అధనంగా 2లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుదన్నారు. వడదెబ్బ



తగలకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉదయం 11నుండి సాయంత్రం 4గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37డిగ్రీల ఉష్ణాగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు.

# ఏజెన్సీలో ఘనంగా హోలీ వేడుకలు

**కారేపల్లి,మార్చి 25, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలో హోలీ వేడుకలకు సోమవారం ఘనంగా ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం హోలీ వేడుకలు





నిర్వహించారు. యువకులు కేరింతలు కొడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంపై రంగులు పూయటమే కాదు... తలపై కోడిగుడ్లు పగలకొట్టి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. గ్రామాల్లో హోలీ ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హోలీని జరుపుకుంటే చిన్న పిల్లలు రంగు నీరు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.



# ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా హోలి వేడుకలు

## హోలి రంగుల కేళి అంటూ యువత చిందులు

**వైరా,మార్చి 25,ప్రభాతవార్త:** వైరా మండలంలో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో, పట్టణంలో సాంప్రదాయబద్ధంగా హోలి పండుగ ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్నపెద్ద తేడా లేకుండా మహిళలు హోలి ఉత్సవాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా హోలిని జరుపుకున్నారు. ముఖ్యంగా యువత జోష్‌తో హోలి సంబరాల్లో



మునిగితేలారు. వయసుతో సంబంధం లేకుండా రంగుల పండుగను నిర్వహించారు. వైరా పట్టణంలో యువకులు, చిన్నారులు తీన్మార్ డ్యాన్స్‌లతో ధూమ్‌ధూమ్‌గా అందరూ కలిసి కేకలు కేరింతలతో రంగులు జల్లుకుంటూ అందరూ ఒకచోట చేరి హోలి రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలి హోలి రంగు రంగు కేలి అంటూ హోలి పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగుల వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని విప్పలమడక




గ్రామంలో స్థానిక మహిళలు, యువకులు రంగులు చల్లుకొని ఉట్టికొట్టే కార్యక్రమంలో డ్రమ్ములు కొద్ది రంగు నీళ్లతో ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. ఆదివారం కామ దహనం, సోమవారం హోలి పండుగ జరుపుకున్నారు. వైరాలోని ప్రతి వార్డులో సంబరాలు మిన్నంటాయి. హోలిని కాముని పున్నమి అని పిలుస్తారని సాధారణంగా హోలి శీతాకాలం చివరిలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గుణ మాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని రోజులు తర్వాత పాల్గుణ బహుళ పంచమిని పండుగను ముగిస్తారు. వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు రాలీ చిగురిస్తాయి. ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పూసి మోదుగ చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి. సహజ సిద్ధమైన రంగులు తయారు చేసుకొని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలిని జరుపుకుంటారు. మన జీవితం రంగులమయం కావాలని ఎన్నో కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్ళు ఒడిదుడుకులు ఎన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితమంతా రంగులమయం అవుతుందని పెద్దలు చెపుతుంటారు. భారతదేశ సంస్కృతిలో భాగం హోలి అని హిందూ ధర్మంలో పండుగకు ఒక పరమార్ధం ఉంటుందని అంటారు. బాలకృష్ణుని పాల్గొణమాసం పూర్ణిమ తిథిలో ఉయ్యాలలో వేసినట్టుగా పురాణాలు తెలుపుతున్నాయి. హోలి రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాల్లో వేసి డోలికోత్సవం జరుపుతారని, ఈ హోలి రోజున శ్రీకృష్ణుడు రాధను ఉయ్యాల్లో పెట్టి రంగుల పులిమినట్టుగా



కూడా చెబుతుంటారు. హోలి పర్వదిన సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. హోలి వేడుకల్లో వార్డు కౌన్సిలర్‌లు మాదినేని సునీత, మున్సిపాల్ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు హోలి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ చీకటిపై వెలుగు చెడుపై మంచి దు:ఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. సహజ సిద్ధమైన రంగులతో వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను పట్టణ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని అందరికి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీఆంజనేయస్వామి భజన కార్యక్రమం



**వైరా,మార్చి 25,ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రంగారావు, రాజేశ్వరి దంపతుల 29వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీఆంజనేయస్వామి భజన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంకు చెందిన ఆంజనేయస్వామి భక్త మండలిచే కార్యక్రమం నిర్వహించారు. భజన కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజన కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని సిపిఐకి కేటాయించాలి

## సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్

**కొణిజర్ల,మార్చి 25,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకు కేటాయించాలని కొణిజర్ల మండల కార్యదర్శి వేములకొండ రమేష్ డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ మతోన్మాద అరాచక పాలన చేస్తున్న దుష్టులను ఓడించాలని ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టి అరాచక



పాలన మతోన్మాద శక్తులను ఓడించేందుకు నడుం బిగించిందని తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించాలని ఏకైక లక్ష్యనయంతో సిపిఐ పార్టీ అహర్నిశలు కష్టపడి ఒక్క అసెంబ్లీ సీటుతో మాత్రమే సరిపెట్టుకోవడం జరిగింది. అయితే 2014 ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల పొత్తులో భాగంగా జాతీయ నాయకులు డాక్టర్ కె.నారాయణను ఖమ్మం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయించడం జరిగింది. అప్పుడు కాంగ్రెస్ కమ్యూనిస్టుల అంతరర్ విభేదాల వలన ఇరు పార్టీ నాయకుల సమన్వయలోపంతో సిపిఐ అభ్యర్థి డాక్టర్ కె.నారాయణ ఓడిపోవడం జరిగింది. కావున 2014 ఎనినకల్లో జరిగిన పరిణామాలు దృష్టిలో పెట్టుకొని ఇపునపడు జరిగే పార్లమెంటు ఎన్నికల వేళ తెలంగాణ సిపిఐ పార్టీ రాష్ట్ర జాతీయ కమిటీలు తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీకి ఐదు పార్లమెంటు స్థానాలను కేటాయించఆలని చర్చల్లో మిత్రపక్ష పార్టీగా రాష్ట్ర సిపిఐ పార్టీ తీర్మానించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని 2014 ఎనినకల్లో పరాజయం పొందిన సిపిఐ డాక్టర్ కె.నారాయణకే పార్లమెంటు స్థానాన్ని కేటాయించి తెలంగాణ రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గలమెత్తే నాయకుడిగా గౌరవించి ఖమ్మం స్థానాన్ని సిపిఐ నారాయణకి కేటాయించాలని అదేవిధంగా ఆయన మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో కీలక ప్రచారకునిగా పెద్దన్న పాత్ర పోషించిన నారాయణకే ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి వేములకొండ రమేష్ డిమాండ్ చేయడం జరిగింది.

## మున్సిపాలిటీలో ఘనంగా హోలీ సంబురాలు

**ఆలేరు ప్రభాతవార్త:** మున్సిపాలిటీ కేంద్రంలో హోలీ వేడుకలు పురస్కరించుకొని సోమవారం మార్కింగ్ వాకర్ సొసైటీ ఆధ్వర్యంలో, 6వ వార్డు బహదూర్ పేటలో యువజన నాయకుల ఆధ్వర్యంలో యువకులతో కలిసి హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఆనందగా పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల నాగయ్య, పుట్ట మల్లేష్, దాసి సంతోష్, గండసంతల మధుసుధన్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు కృషి చేస్తున్న విశ్వశాంతి విద్యార్థులు



సత్తుపల్లి,మార్చి 25, ప్రభాతవార్త:

స్థానిక విశ్వశాంతి విద్యార్థులు తెలుగు బుక్ ఆఫ్ రికార్స్‌లో స్థానం పొందేందుకు గత కొంత కాలంగా 63 మంది విద్యార్థులు కృషి చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన " శాస్త్రీయ వాస్తవాలు వివరణ " సమావేశానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసుధన్ రాజు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు హాజరై పోటీకి సిద్ధమైన విద్యార్థుల ప్రతిభను పరిశీలించడం జరిగిందని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్‌రికార్డ్స్‌కు పాఠశాల నుండి మొత్తం 63 మంది విద్యార్థులు 63 రకాల శాస్త్రీయ వాస్తవాలు (సైన్‌టిఫిక్ ఫాక్ట్) గురించి రెండు గంటల పాటు విశ్లేషణ చేయనున్నట్లు తెలిపారు. విశ్లేషణలో 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు సిద్దదమయ్యారని గత కొద్ది రోజుల క్రితమే తెలుగు బుక్ ఆఫ్ రికార్స్‌క్ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తెలిపారు. ఇటువంటి సంస్థలలో ప్రతిభ గల విద్యార్థులచే పేర్లు నమోదు చేయించడంలో అనుభవం కలిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసుధన్ రాజు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు శాస్త్రీయ వాస్తవాలు వివరణ అనే సమావేశానికి టిబిఆర్ సంస్థ నిర్వహిస్తున్న చివరి పరీక్షలో గెలిచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు, పరిజ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

## బీజేపిని ఓడిద్దాం దేశాన్ని కాపాడుకుందాం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు

వేంసూరు, మార్చి 25,ప్రభాతవార్త:



త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపిని చిత్తు చిత్తుగా ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ ప్రజా సంఘాల ముఖ్య సమావేశాన్ని మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మిట్టపల్లి సత్యవతి, పిల్లి బుచ్చాలుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దండు ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితుల్లో నిత్యవసర సరుకుల ధరలు పెంచి నానా అవస్థలకు గురి చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

నల్ల ధనం పేరుతో నల్ల ధనం బయటకు తెచ్చి కుటుంబానికి రూ. 15 లక్షలు ఇస్తామని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని, ధరలు తగ్గిస్తామని దేశాన్ని కాపాడుతామని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మెడీ ఇచ్చిన వాగ్దానాలు విస్మరించారని, మళ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం దేశంలో కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చేలా పావులు కదుపుతున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విధానాన్ని తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు కోరారు.

## కల్లూరులో ఘనంగా హోలీ ఉత్సవాలు



కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, కొత్త బోడిమెల్ల, హనుమతండా, లక్ష్మతండా, చంద్యతండా, గన్యాతండా, ఎర్ర బంజర, బత్తులపల్లి, ఓబులరావు బంజర్, వాచ్యానాయక్ తండా గ్రామాలలో



రంగుల పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు నృత్యాలు చేస్తూ, హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా కుటుంబ సమేతంగా పండుగను జరుపుకున్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ పోస్టర్ విడుదల



పెనుబల్లి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త

పెనుబల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 31వ తేదీన సినీ నటుడు సుమన్ గౌడ్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు హాజరవుతున్నారని మండలంలోని గౌడ సోదరులు, నాయకులంతా పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కమిటి మండల గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వంగా గిరిజాపతిరావు, వేముల నరసింహారావు, కుక్కా శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాసరావు, బజ్జూరి నాగేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, వేముల బాబూరావు, పరసా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన మట్టా దయానంద్



తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సోమవారం రాత్రి పరామర్శించారు. బిల్లుపాడుకు వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దుండేటి వీరారెడ్డి, వేమిశెట్టి నాగన్న, గోవిందు శ్రీనివాసరావు, గణేశుల రవి, తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మల్లిఖార్జునరావు, సామేలు రామప్పారావు, దీవెల బాబు, కృష్ణ, మొక్కా బసవయ్య, ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## నేటి నుండి శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త

హోలీ పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని పినపాక గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీరామ కళ్యాణ ఉత్సవం సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాములోరికి పంచామృతతో చందనాది అభిషేకం, పసుపు కొట్టుట,



వసంతోత్సవం, ఇత్యాది తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకస్వామి, ఆలయకమిటి, కవిత భక్తుల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే



కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో సోమవారం నిర్వహించిన హోలీ వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని మహిళలతో కలిసి హోలీ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సీతారాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, బాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, టి. నరసింహారావు, తురాబ్ అలీ, ఉస్మాన్, ఎన్. కృష్ణారెడ్డి, బొప్పన శ్రీనాథ్, పాపబత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పండితాపురంలో హోలీ సంబరాలు.



కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త : కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో హోలీ సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము



నుండి తమ తమ స్నేహితులను వెంట వేసుకొని మిగతా స్నేహితుల ఇండ్లకి వెళ్ళి రంగులు పూసి రంగోలి ఆడుకున్నారు. అదే విధంగా పలు గ్రామాల్లో మహిళలు డప్పులతో నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ నివాసానికి వెళ్ళి పలువురు యువత, మహిళలు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుని రంగులు పూసుకున్నారు. ఈ సంబరాలో బానోత్ నరసింహానాయక్, మేకల మల్లిఖార్జున్, మేకల లక్ష్మీనారాయణ, బదావత్ నాగరాజు, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, మహిళలు, యువజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాటాలు




కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ... భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, వలస పాలనకు వ్యతిరేకంగా దేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన త్యాగమూర్తులు అన్నారు. నేటి పాలకులు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేకమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. దేశ సంపదను ప్రైవేట్ వ్యక్తులకు, దోపిడీ శక్తులకు దోచి పెడుతున్నారన్నారు. దేశంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు మద్దతు ధర చట్టం కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న రైతులను అణచివేస్తున్నారన్నారు. రైతాంగంపై కాల్పులు జరిపి హత్యలు చేస్తున్నారన్నారు. రైతులకు మద్దతుగా మాట్లాడిన వారిని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారు. దేశం కోసం... దేశ సంపదను కాపాడుకోవడం కోసం, దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలా దర్గయ్య, షేక్ ఖాసీం, నాగుల్‌మీరా, జగదీష్, సాహితి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో మరొక్కసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం



నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: కేంద్రంలో మరొక పర్యాయం బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి మరొక్కసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు తప్పక చేపడతారని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండల బిజేపి కమిటి ఆధ్వర్యంలో సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు లాభర్ధి సంపర్క్ కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రధానమంత్రి నరే ంద్రమోడి సందేశాల కరపత్రాలను ఆయన ప్రజలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకులు



నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని ఆదిత్య రైస్ మిల్లు ఆవరణ నందు వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, వాసవి క్లబ్ కన్యకాపరమేశ్వరీ రాజేశ్వరపురం, గ్రేటర్ నేలకొండపల్లి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా రంగుల హోలీ వేడుకలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్



రేగూరి హనుమంతరావు, డిస్ట్రిక్ ఆఫీసర్ రేగూరి వాసవి, వాసవి క్లబ్ పాస్ట్ ప్రసిడెంట్స్ దోసపాటి ఉషారాణి, తెల్లాకుల జయశ్రీ, క్లబ్ అధ్యక్షులు వల్లభు పరిమళ, అత్తులూరి నాగలక్ష్మీ, కొత్త కరుణ, దోసపాటి నాగేశ్వరరావు, వల్లభ సుధాకర్ పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన హోళీ సంబరాలు

కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త : రంగుల పండుగ హోళీని మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని చిన్నపిల్లలు మొదలుకుని వృద్ధుల వరకు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గిరిజన మహిళలు డప్పువాయిద్యాలు, నృత్యప్రదర్శనలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. యువకులు హోళీ సందర్భంగా కేరింతలు కొట్టారు. గత ఏడాదికంటే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత మరింతగాపెరిగింది. రంగుల పండుగ హోళీతో కామేపల్లి హోరెత్తి పోయింది. జోగ్గూడెం, గరిడేపల్లి, పెద్దలచ్చతండా తదితర గ్రామాల్లో గిరిజను లు, యువజనులు సాంప్రదాయ బద్దంగా కాముని దాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో చిప్పలపల్లి రఘుపతి, చిప్పలపల్లి రవికుమార్, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, బుట్టి ప్రభాకర్, చిలుముల చంద్రశేఖర్, చిలుముల గణేష్, శ్రీకాంత్, వీరబాబు, చిప్పలపల్లి తేజ, బన్నీ, సురేష్, ఏనాటి సునీల్, అజ్మీర రాందాసు నాయక్, గుడివాడ శ్రీను, అజ్మీర భద్రు, కన్నమాల రాంబాబు, బోడా రాజేష్, జె.రాజేష్, ఎంఎస్ఎస్ పాల్గొన్నారు.




### నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఉత్సాహంగా యువకులు హోలీ వేడుకులు



నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు యువకులు అత్యంత ఉత్సాహంగా రంగుల హోలీ వేడుకలు ఆనందోత్సవాలతోఘనంగా జరుపుకున్నారు. ఒకరి పై ఒకరు రంగులు జల్లుకుంటూ కేరింతలు కొట్టారు. మిత్రులకు, సన్నిహితులకు వారు



రంగులు పూసారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజనీ, రాయపూడి రోషిత్, సోమనబోయిన సాయినవీన్, లక్కం శ్యామ్, గొలుసు పవన్, కైలాసపు గోపి, పగిడికత్తుల సుదర్శన్, అనంతు మనోజ్, కంభం వినీత్, పగిళ్ళ సాయి, గుండా దిలీప్, సమ్మెటి శివగణేష్, దేశబోయిన భాను, సాయి, ఆదిత్య, గ్రీష్మంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాలలోను హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పోలీసులను చూసి మట్టిమాఫియా ఉడాయింపు



నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేస్తున్నారనే సమాచారం మేరకు వెళ్ళిన పోలీసుల వాహనాన్ని చూసి మట్టి మాఫియాదారులు ఉడాయించారు. ఇటీవల మండల కేంద్రమైన నేలకొండపల్లి నందు వెంచర్ల కోసం అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు మట్టిమాఫియాదారులు టిప్పర్ల ద్వారా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తరలింపు విషయమై స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం వెంచర్ల వద్దకు వెళ్ళిన పోలీసులను చూసి మట్టిమాఫియాదారులు తమ టిప్పర్‌లను, డోజర్‌ను అక్కడి నుంచి తప్పించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే తగిన చర్యలు చేపడతామని నేలకొండపల్లి ఎస్ఐ తోట నాగరాజు హెచ్చరించారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘన

**ఒక వైపు శంకుస్థాపనలు - మరోవైపు చెక్కులు పంపిణీ**

**మాకు ఎదురేలేదనే తరహాలో నేతల వైఖరి**

**ఏకంగా పంచాయతీ కార్యాలయంలోనే చెక్కులు పంపిణీ**

**పోస్టులో చెక్కులు - నేతలు చేతిలోకి ఎలా వచ్చాయి..?**

**చోద్యం చూస్తున్న ఎన్నికల అధికారులు**



**చింతకాని, మార్చి25, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నియమ నిబంధనలు అమలు చేసిన సంగతి తెలిసిందే.ఆ నిబంధనలు అమల్లో ఉన్నా గాని వాటికి విరుద్ధంగా మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు నాగులవంచ గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే చెక్కులు పంపిణీ చేయటమే కాకుండా ఓ దేవాలయ సిమెంట్ కాంక్రీట్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి మాకుఎదురేలేదనే తరహాలో వ్యవహరించిన నేతలు తీరు ఎలక్షన్ కమీషన్‌కు అటు అధికారులకు సవాళ్లుగా మారిందనటంలో సందేహం లేదనిపిస్తోంది.

వివరాల్లోకెళితే... మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు అతనితో పాటు మరో నలుగురు కాంగ్రెస్ కీలక నేతలు ఆధ్వర్యంలో నాగులవంచ గ్రామానికి చెందిన లబ్దిదారులకు మార్చి20వ తేదిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గ్రామ పంచాయితి కార్యాలయంలోనే పంపిణీ చేశారు. అంతకుముందు మార్చి19వ తేదిన నాగులవంచ గ్రామ శివారులో ఉన్నటువంటి శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయంకు రెండు లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ కాంక్రీట్ పనులకు ఈ నేతలే శంకుస్థాపనలు చేశారు.ఒకవైపు శంకుస్థాపనలు మరోవైపు చెక్కులు పంపిణీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నాగాని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించుటమే కాకుండా ఏకంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే చెక్కులు పంపిణీ చేస్తున్న గాని ఎన్నికల అధికారులకు మాత్రం పట్టించుకునే పరిస్థితి లేదని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.అసలు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిస్తారు అలా లబ్దిదారులకు పోస్టులో వచ్చిన చెక్కులను పోస్ట్ ఆఫీస్ అధికారులు లబ్దిదారులకు ఇంటికి వెళ్లి ఇవ్వాలి అలా లబ్దిదారుల ఇంటికిపోస్ట్ ఆఫీస్ అధికారులు వెళ్లి ఇవ్వకుండా అధికార కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి పంపిణీ చేయించడం చట్టాన్ని దిక్కరించి పోవడం ఏంటని దీని వెనుక అధికారులు హస్తముందని దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది అంతేకాకుండా గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే చెక్కులు పంపిణీ చేస్తున్న గాని సంబంధిత పంచాయితీ అధికారి కళ్లులేని కబోదుల చూస్తూ ఉండటం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు ఏది ఏమైనా ఎన్నికలకోడ్ ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన పంచాయితీ అధికారులు కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**చిన్నారులు, అధికారులతో కలిసి హోలీ ఆడిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం - మార్చి 25 - ప్రభాతవార్త:**



హోలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం హోలీ పండుగను పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ దంపతులు పిల్లలతో కలిసి పాల్గొన్నారు. రంగుల పండుగ రావడంతో ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాల్లో మునిగి తేలారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా రంగులతో ఆడుకున్నారు. జిల్లా కలెక్టర్, పీవో దంపతులు పిల్లలతో, సిబ్బందితో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్నేహపూర్వక వాతావరణంలో రసాయనిక రంగులుకాకుండా సహజమైన రంగులను వాడి హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమాధికారి విజేత, పరిపాలనాధికారి గన్యా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రమాదేవి, కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**- సందడి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మార్చి 25 - ప్రభాతవార్త:**





జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంపు కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీని ఆహ్వానించారు. అక్కడ అధికారులు, సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి అధికారులంతా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు చేరుకొని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌లో ఆనందోతానసహాల నడుమ కేరింతలతో హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీవేణుగోపాలుని కళ్యాణం

**-భక్తుల ప్రత్యేక పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 ః**
మండలంలోని రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో, మణుగూరు గ్రామంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం త్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల నుండి భారీ సంఖ్యలో భక్త జనం తరలి వచ్చారు. అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చెరువుముందు సింగారంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీల నిర్వహకులు, పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు



**ఖమ్మం,మార్చి25, ప్రభాతవార్త:-**
ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లు ఆటపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు.హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.హోలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకొని సాంప్రదాయబద్దంగా రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు.ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రదనస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.

## ముగ్గురు యువకులను రక్షించిన పోలీసులు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25 ః**



మండలంలోని కొండాయిగూడెం గ్రామం వద్ద గోదవరిలో దిగి స్నానం చేస్తూ నీటిలో మునిగిపోతున్న ముగ్గురు యువకుల పోలీసులు రక్షించారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు హోలీ పండుగ సందర్భంగా మండలంలోని కొండాయిగూడెం వద్ద స్నానానికి గోదావరిలోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో అక్కడే విధుల్లో ఉన్న స్థానిక పోలీసులు వినయ్, సత్యానారాయణ (సనయ్)లు అప్రమత్తమై గోదావరి నీటిలో దూకి ముగ్గురిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చారు. దీంతో పోలీసులు వినయ్, సనయ్‌లను పలువురు అభినందించారు.